జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 240 విశాఖపట్నం | ఆదివారం 30 ఏప్రిల్ 2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


# ఆసక్తిరేపుతున్న ఏపీ రాజకీయాలు..

## కూటమి కట్టేందుకు విపక్షాల ఉత్సాహం.. జగన్‌కు మాస్టర్ స్ట్రోక్ కొట్టే ఛాన్స్



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే 2024 అసెంబ్లీ ఎన్నికల ముఖచిత్రం ఎలా ఉంటుందో అన్న ఆసక్తి కలుగుతుంది. ప్రస్తుతానికి ఏ పార్టీకి ఆ పార్టీ వేరువేరుగా కనిపిస్తున్నా వచ్చే ఎన్నికల నాటికి ఏ పార్టీ మరే పార్టీతో జతకలుస్తుందో అన్న ఊహాగానాలు ఉత్కంఠ రేపుతున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ.. ఇక్కడ ప్రత్యర్థిగా ఉన్న భారతీయ జనతా పార్టీతో జాతీయస్థాయిలో మంచి సంబంధాలను కలిగి ఉంది. తరచూ దేశ రాజధాని కి వెళుతున్న వైఎస్సార్సీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరాటంకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తదితరులతో భేటీ అయి వస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో సాన్నిహిత్యంగా ఉంటున్నామని వైయస్సార్సీపి నేతలు.. జగన్ ఢిల్లీ పర్యటన ముగిసిన వెంటనే క్లారిఫికేషన్లు ఇచ్చుకుంటున్నారు. దీనికి ప్రత్యేక కారణాలు ఉండి ఉండవచ్చు. ఎందుకంటే వైయస్సార్సీపి ప్రత్యర్థి పార్టీలు.. తెలుగుదేశం, జనసేన నాయకులు జగన్ ఢిల్లీ వెళ్ళేది తనపై ఉన్న కేసుల దర్యాప్తును నెమ్మదింప చేసుకోవడానికేనని ఆరోపిస్తూ ఉంటారు. వారి ఆరోపణను తిప్పికొట్టే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు ఏపీ ప్రయోజనాల కోసమేనని చెబుతూ ఉంటారు. జగన్ ఢిల్లీ పర్యటనల అర్థం, పరమార్థం ఎలా ఉన్నా ఆయన బిజెపి నాయకత్వంతో కలహాన్ని కోరుకోవడం లేదనేది మాత్రం వాస్తవం. ఈ కోణంలో ఆలోచిస్తే 2024 ఎన్నికల నాటికి వైఎస్ఆర్సిపి, భారతీయ జనతా పార్టీతో వైరంతో ఉంటుందా లేక సన్నిహితంగా ఉంటుందా లేక తటస్థ వైఖరిని తీసుకుంటుందా అన్నది కీలకంగా కనిపిస్తోంది. బిజెపి ఏపీ నాయకత్వం తరచూ జగన్ ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీస్తూ విమర్శలు, ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. టిడిపి, జనసేన విమర్శలపైన, ఆరోపణలపైన స్పందించినంత ఘాటుగా బిజెపి నేతల కామెంట్లపైన వైఎస్ఆర్సిపి నాయకులు స్పందించని విషయం లోతుగా పరిశీలించిన వారికి బోధపడుతుంది. ఈ కారణంగానే లోక్ సభ ఎన్నికలతో పాటు జరిగే ఏపీ అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్సీపి, భారతీయ జనతా పార్టీల మధ్య సంబంధాలు ఏ రూపును సంతరించుకుంటాయో అన్నది ఆసక్తి రేకెత్తించే అంశం.

**మూడు పార్టీలు ఒక్కటయ్యేనా?**

ప్రస్తుతానికి భారతీయ జనతా పార్టీ, జనసేన మిత్రపక్షాలుగా వ్యవహరిస్తున్నాయి. కానీ ఇది మాటల వరకు మాత్రమే పరిమితం అని ఇటీవల ఏపీలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పరోక్షంగా నిరూపణ అయింది.

(మిగతా 2లో..)

# మే 3న భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన..: జగన్



అమరావతి: మే 3న భోగాపురంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేయనున్నారు సీఎం జగన్. మొదటి దశలో జీఎంఆర్ గ్రూపు భోగాపురం విమానాశ్రయ నిర్మాణం కోసం రూ.5 వేల కోట్లు ఖర్చు చేయనుంది. తొలి దశలో 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా భోగాపురం ఎయిర్ పోర్టును రూపుదిద్దనున్నారు. సీఎం జగన్ మే 3వ తేదీన విజయనగరం జిల్లాలో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా భోగాపురంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న సభాస్థలిని ఆమె జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి పరిశీలించారు.



## బైజూస్ కార్యాలయాల్లో ఈడీ సోదాలు..!

బెంగుళూరు: బెంగళూరులోని మూడు చోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం దాడులు నిర్వహించింది. ఎడ్టెక్ కంపెనీ బైజూ సహ వ్యవస్థాపకుడు రవీంద్రన్ బైజుకు సంబంధించిన ఫారిన్ ఎక్స్ఛేంజ్ లావాదేవీల (ఫెమా) విషయంలో ఈడీ తనిఖీలు నిర్వహిస్తున్నది. దాడుల్లో పలు డాక్యుమెంట్లు, డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (ఫెమా) నిబంధనల మేరకు ఇల్లు, కార్యాలయాల్లో దాడులు నిర్వహించారు. వివిధ నేరారోపణ పత్రాలు, డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు.

# చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ



హైదరాబాద్ : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో కొద్దిసేపటి క్రితం ఇరువురు నేతల సమావేశం జరిగింది. రాష్ట్రంలో పరిస్థితులు, ప్రజా సమస్యలపై చర్చ జరిగిందని తెలుస్తోంది. ఇటీవల కాలంలో మూడోసారి చంద్రబాబు.–పవన్ భేటీ జరిగింది.ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం ఘటనపై చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు పవన్ కళ్యాణ్. ఢిల్లీ పర్యటన తర్వాత చంద్రబాబు–పవన్ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. తెలంగాణ రాజకీయాల పైనా బాబు–పవన్ భేటీలో ప్రస్తావనకు వచ్చిందని తెలుస్తోంది. టీడీపీ జనసేన మధ్య పొత్తు ఉంటుందని భావిస్తున్న వేళ ఈ ఇద్దరి భేటీ రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే పలుమార్లు వీరు భేటీ కాగా తాజా భేటీపై మాత్రం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.రాష్ట్ర తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వీరి భేటీపైనే అందరి కళ్లు ఉన్నాయి.ఇదిలా ఉంటే గతంలో విశాఖ పర్యటనకు వచ్చిన పవన్ ను పోలీసులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పవన్ పర్యటన అర్థాంతరంగా ముగించుకుని వచ్చేశారు. దీంతో పవన్ కు సంఘీభావం తెలపడానికి చంద్రబాబు భేటీ అయ్యారు. అప్పటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల చంద్రబాబు కుప్పం పర్యటనను కూడా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు పవన్, ఈ విధంగా ఒకరికొకరు కలుసుకుని సంఘీభావం తెలుపుకుంటున్నారు.

## 'ఆ బీజేపీ నేత ఎంత శక్తిమంతుడో ఆలోచించాలి'.. రెజ్లర్లకు కేజ్రీవాల్ సంఘీభావం



న్యూఢిల్లీ: మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఎంత శక్తిమంతుడో ఆలోచించాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. చాలా రోజులుగా ఆయనపై కేసు నమోదు కాకపోవడంతో చివరకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. బ్రిజ్ భూషణ్‌పై చర్యలకు డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మరోసారి నిరసన కొనసాగిస్తున్న రెజ్లర్ల వద్దకు కేజ్రీవాల్ శనివారం వెళ్లారు. వారికి తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడారు. దేశాన్ని ప్రేమించే వారంతా పార్టీలకు అతీతంగా జంతర్‌మంతర్ వద్దకు వచ్చి నిరసన చేస్తున్న రెజ్లర్లకు మద్దతు తెలుపాలని కోరారు. రెజ్లర్లు కేవలం వారి కోసం పోరాడటం లేదని, మొత్తం క్రీడాకారుల కోసం పోరాడుతున్నారని అన్నారు. 'లైంగిక వేధింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి (బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్) ఎంత శక్తిమంతుడో ఆలోచించాలి. ఆయనపై కేసు నమోదుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది' అని వ్యాఖ్యానించారు. కాగా, మహిళలను లైంగికంగా వేధించిన వారిని ఉరి తీయాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు.

## కేజ్రీవాల్ నివాసం పునరుద్ధరణ ఖర్చుపై దర్యాప్తునకు ఢిల్లీ ఎల్జీ ఆదేశం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వాన్ని మరిన్ని ఇబ్బందులకు గురి చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) వీకే సక్సేనాను మరోసారి ఉసి గొల్పింది. ఈ నేపథ్యంలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ అధికార నివాసం పునరుద్ధరణ కోసం చేసిన రూ.44.78 కోట్ల వ్యయంపై ఆయన దృష్టిసారించారు. సంబంధిత ఫైళ్లు, రికార్డులను పరిశీలించి 15 రోజుల్లో నివేదిక పంపాలని చీఫ్ సెక్రటరీ నరేష్ కుమార్‌ను ఎల్జీ ఆదేశించారు. సివిల్ లైన్స్‌లోని సీఎం అధికార నివాసం సుందరీకరణకు పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన పనుల్లో అవకతవకలు జరిగినట్లు మీడియాలో ఆరోపణలు వచ్చినట్లు ఎల్జీ కార్యాలయం తెలిపింది. ఈ నేపథ్యంలో సంబంధిత అన్ని రికార్డులను భద్రపరచాలని, నిబంధనల ఉల్లంఘనలను పరిశీలించి 15 రోజుల్లో నివేదిక పంపాలంటూ ప్రధాన కార్యదర్శికి ఈ నెల 27న లేఖ రాసింది. కాగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై ఆప్ నేతలు మండిపడ్డారు. 80 ఏళ్ల కిందట నిర్మించిన సీఎం అధికార నివాసంలో ఇప్పటికే మూడుసార్లు పైకప్పు కూలిన సంఘటనలు జరిగాయని తెలిపారు. ఈ నేపథ్యంలో బిల్డింగ్ నిర్వాహణకు బాధ్యత వహించే పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ పునరుద్ధరణ పనులు చేసిందన్నారు. ఇందులో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలను ఆప్ నేతలు ఖండించారు. ఎల్జీ నివాసానికి రిపేర్ పనుల కోసం రూ.15 కోట్లు వ్యయం కాగా, ప్రధాని మోదీ అధికార నివాసం కోసం రూ.500 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్‌లు బదిలీ

అమరావతి: ఏపీలో పలువురు ఐఏఎస్‌లు బదిలీ చూస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ సంక్షేమశాఖ స్పెషల్ సీఎస్‌గా అనంతరామును బదిలీ చేశారు. మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శిగా ఎండీ ఇంతియాజ్ కు పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు. గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్‌గా లక్ష్మీషాకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే రెవెన్యూశాఖలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు ఒకే విభాగంగా ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలు ఉన్నాయి. రెండు శాఖలకూ ఇప్పటివరకు ఒకే అధికారి ఉన్నారు. అయితే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ బాధ్యతలను తాజాగా సీఎస్? జవహర్‌రెడ్డికి ఏపీ ప్రభుత్వం అప్పగించింది. ఇటీవల ఎనిమిది జిల్లాల కలెక్టర్లు సహా 56 మంది ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కలిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. శాంతి భద్రతల ఏడీజీ నుంచి ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ వరకూ స్క్రూటినీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా 39మంది ఐపీఎస్ అధికారులకు బదిలీ, పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చింది.


Ph: 7660027682

SNEHA MACS Ltd

"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS

మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా

5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ

గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం

H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004

Email: snehamacsltd@gmail.com

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో జనం మద్దతు జగనన్నకే..

**వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం.వెంకటేష్ బాబు**

**ఎంత మంచి చేసినా బురద చల్లడమే ప్రతిపక్ష పార్టీల పని**

**2024 ఎన్నికల తర్వాత ప్రతిపక్ష పార్టీలన్నీ పెట్టె, బేడా సర్దుకుని పోవాల్సిందే**

**ఇన్చార్జులు, గృహసారథు లు, వాలంటీర్లు, వైసిపి క్యాడర్ లోని ప్రతి ఒక్కరి కృషి ప్రశంస నీయం**

**చీరాల నియోజకవర్గంలో ప్రజలు వైసీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ఎదురుచూస్తున్నారు**

**ఇంటింటికి నేరుగా వెళ్తే ప్రజా మద్దతు సంతోషాన్ని ఇచ్చింది**



చీరాల, ఏప్రియల్ 29, ప్రజా పాలన : వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పీపుల్స్ సర్వేలో, జగనన్నే మా భవిష్యత్తు అని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి యే రావాలని, ప్రజా మద్దతు స్పష్టం చేసిందని, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. చీరాల మండలం, రామకృష్ణా పురంలోని, ఎమ్మెల్యే కార్యాల యంలో, వైఎస్సార్ సీపీ ప్రతిష్టా త్మకంగా చేపట్టిన, జగనన్నే మా భవిష్యత్తు' మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమ వివరాలను వెల్లడించేందుకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్, మీడియాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారంటూ, ప్రజలు చెబుతుండటం ఆనందంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, రాబోయే ఎన్నికలలో 175 కి 175 సీట్లు ఖచ్చితంగా గెలుస్తామన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. గెలవటవే కాకుండా, అత్యధిక మెజారిటీ వైసీపీ పార్టీ సాధిస్తుందని, రాబోయే ఎన్నికలలో వైసీపీ మినహా, మిగిలిన ప్రతిపక్ష పార్టీలన్నీ, డిపాజిట్లు కోల్పోయి, పెట్టే బేడా సర్దుకుని పోవటం ఖాయ మన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మరో రోజుతో ముగుస్తుందని, ఇప్పటివరకూ కోటి నలభై లక్షల కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయన్నారు. కోటి పది లక్షల మంది, మిస్డ్ కాల్స్ ద్వారా జగనన్న ప్రభుత్వంపై విశ్వాసం వెలిబుచ్చటం ప్రభుత్వం పనితీరు పై ప్రజల సంతృప్తి కి నిదర్శనమన్నారు.చీరాలలో డెబ్బై మూడు వేల నలభై రెండు కుటుంబాల వారు వైసీపీ ప్రభుత్వ పనితీరును మెచ్చుకున్నారని, మరో యాభై ఐదు వేల మూడు వందల పదహారు మంది మిస్డ్ కాల్స్ ఇచ్చి,రాబోయే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రావాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారన్నారు. క్యాడర్ సమిష్టి సహకారంతో, చీరాల్లో వైఎస్ఆర్సిపిని అత్యధిక మెజా రిటీతో గెలిపించుకుంటామనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ వైసీపీ పాలన పట్ల, సంతృప్తి వ్యక్తం చేయటం ఆ పార్టీలో వైసిపి ఇన్చార్జిగా ఉన్నందుకు గర్వంగా ఉందని, ఊహించిన దానికంటే అత్యధికంగా చీరాలలో ప్రజాధరణ లభించిందని, కృషి చేసిన వైసీపీ క్యాడర్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రోజురోజుకు వైసి పి పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూడలేక, ప్రతిపక్ష పార్టీల వారు అర్థంపర్థం లేని చిల్లర ఆరోపణలు చేస్తుండటం హాస్యాస్పదమన్నారు. బురద చల్లటమే పనిగా ప్రతిపక్షాల తీరు ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కేవలం ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి వల్లే అవుతుందని మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, మున్సిపల్ కౌన్సిలర్ కీర్తి వెంకట్రావు ఇతర మున్సిపల్ కౌన్సిలర్లు,సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు కత్తి వెంకట దుర్గారావు, కళ్యాణం విజయ్ ప్రకాష్, వార్డు ఇన్చార్జి లు, కన్వీనర్లు, గృహ సారదులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆసక్తిరేపుతున్న ఏపీ రాజకీయాలు..

**(మొదటిపేజీ తరువాయి)**
వైజాగ్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్న బిజెపి నేత మాధవ్ తిరిగి పోటీ చేస్తే జనసేన వర్గాల నుంచి ఆయనకు సహకారం కరువైంది. ఉత్తరాంధ్ర ప్రాంతంలోని జనసేన వర్గాలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి మద్దతుగా పనిచేసాయన్నది ఏపీ బీజేపీ నేతల ఆరోపణ. ఈ మేరకు వారు తమ పార్టీ అధినాయకత్వానికి జనసేనకు వ్యతిరేకంగా ఒక నివేదిక కూడా అందజేసినట్లు ప్రచారం జరిగింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత ఢిల్లీ వెళ్లి అమిత్ షాను కలిసిన పవన్ కళ్యాణ్ ఆ భేటీ తర్వాత కూడా బిజెపితో తాము కలిసే ఉన్నట్లు వెల్లడించారు. ఒకపక్క బీజేపీతో మిత్రపక్షంగా ఉంటూనే తెలుగుదేశం పార్టీకి సన్నిహితంగా పవన్ కళ్యాణ్ వెళుతున్నారు అన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గత ఏడాదిన్నర కాలంగా పలు సందర్భాలలో ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండేలా తమ భవిష్యత్తు వ్యూహం ఉంటుందని పవన్ కళ్యాణ్ చెబుతూ వస్తున్నారు. అదే సందర్భంలో చాలా అంశాలలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పరస్పరం సంఘీభావం వ్యక్తం చేసుకుంటున్నారు. వైజాగ్ పర్యటనలో పవన్ కళ్యాణ్‌ను పోలీసులు నిర్బంధం చేసిన సందర్భంలో ఆయన విజయవాడ తిరిగి రాగానే చంద్రబాబు అకస్మాత్తుగా వెళ్లి ఆయనకు సంఘీభావం ప్రకటించారు. ఈ అంశాలను పరిశీలిస్తే వచ్చే ఎన్నికల నాటికి టిడిపి, జనసేన మిత్రపక్షాలుగా మారే అవకాశాలు ఉన్నాయన్న విశ్లేషణలు చాలానే వచ్చాయి. అయితే టిడిపితో పొత్తు కోసం పవన్ కళ్యాణ్ బిజెపితో బంధాలను తెంచుకుంటారా అన్నది ప్రధానమైన ప్రశ్న. 2019 ఎన్నికల సందర్భంలో చంద్రబాబు చేసిన ఘటైన విమర్శలను ఇంకా మరచిపోని బిజెపి అధినాయకత్వం.. తెలుగుదేశం పార్టీతో జతకట్టేందుకు ఏమాత్రం సిద్ధంగా లేదు. అలాంటి సందర్భంలో మూడు పార్టీలు కలవాలన్న పవన్ కళ్యాణ్ అభిమాతం నెరవేరే అవకాశాలు దాదాపు లేవనే చెప్పాలి. కానీ ఎన్నికల నాటికి ఏ పార్టీ వ్యూహం ఎలా ఉంటుందో అన్నది ఇప్పుడే ఊహించలేము. నిజానికి టిడిపి, జనసేన, బిజెపి కలిస్తే వైసీపీని గద్దె దింపడం సులభమే కానీ మూడు పార్టీల నేతల మధ్య ఉన్న భేషజాలు వీటి కలయికకు అడ్డంకిగా ఉన్నాయనే చెప్పాలి. గత రెండేళ్లుగా చంద్రబాబు బిజెపి అధినాయకత్వానికి దగ్గర అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు కొన్ని మీడియా సంస్థలు కథనాలు రాస్తున్నాయి. దీనికి సంబంధించి అధికారికంగా ఎలాంటి ప్రకటనలు లేనప్పటికీ అంతర్లీనంగా ఈ ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఏపీ బీజేపీలోని కొంతమంది నేతలు స్థానికంగా టిడిపితో కలిస్తే నాలుగైదు ఎంపీ సీట్లను గెలుచుకోవచ్చని, రాష్ట్రంలో ఏర్పడే సంకీర్ణ ప్రభుత్వంలో మంత్రి పదవులు పొందవచ్చని భావిస్తున్నారు. కానీ 2019 నాటి చంద్రబాబు కామెంట్లను మరచిపోని బిజెపి నేతలు ఏపీలో నష్టం జరిగినప్పటికీ జాతీయస్థాయిలో గౌరవాన్ని నిలుపుకోవడం కోసం టిడిపితో ఎంత మాత్రం కలవ వద్దని భావిస్తున్నారు. స్థానిక నాయకుల అభిమతం ఎలా ఉన్నప్పటికీ జాతీయస్థాయిలో మూడోసారి అధికారంలోకి వస్తామన్న ధీమాగా ఉన్న బిజెపి అధినాయకత్వం టిడిపితో పొత్తుపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

**జగన్ దగ్గర బ్రహ్మాస్త్రం!**

ఇక ఏపీలో వామపక్షాల సంగతి విచిత్రంగా ఉంది. 2019 అసెంబ్లీ ఎన్నికలలో వామపక్షాలు.. జనసేన పార్టీతో కలిసి పోటీ చేశాయి. ఆనాటి స్నేహం వారికి ఏమాత్రం సానుకూల ఫలితాలను ఇవ్వలేదు. వామపక్షాలతో పొత్తు జనసేనకు కూడా కలిసి రాలేదు. ఆ తర్వాత జనసేన బిజెపికి చేరువయ్యింది. ఇప్పుడు వామపక్షాల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. తెలుగుదేశం పార్టీ.. జనసేన, బిజెపిల వైపు చూస్తూ ఉండడం వామపక్షాలకు ఇబ్బందిగా ఉందనే చెప్పాలి. బిజెపి అధినాయకత్వం గనక తెలుగుదేశం పార్టీతో పొత్తుకు నసేమిరా అంటే వెంటనే చంద్రబాబును కలిసేందుకు వామపక్షాల నేతలు కాళ్లకు చెప్పులేసుకుని మరి సిద్ధంగా ఉన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో కలిసిన చంద్రబాబు ఆ తర్వాత తాను తప్పు చేశానని భావిస్తున్నప్పటికీ పైకి డాంబికంగా వ్యవహరిస్తున్నారు. జనసేన, బీజేపీలతో కలిసి ఒక కూటమిగా 2024 ఎన్నికలను ఎదుర్కొంటే స్థానికంగా సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతోపాటు జాతీయస్థాయిలో మరోసారి మోదీ ప్రభుత్వంలో మంత్రి పదవులు పొందవచ్చని చంద్రబాబు భావిస్తూ ఉండవచ్చు. కేంద్ర ప్రభుత్వంలో చేరడం ద్వారా పార్టీ నాయకులకు పదవులు దక్కడమే కాకుండా తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసేలా కేంద్ర సంస్థలపై ఒత్తిడి కూడా తీసుకురావచ్చు. ఇలా బహుముఖ ప్రయోజనాలు ఉన్నందువల్లే టిడిపి.. బిజెపితో కలవాలని కోరుకుంటూ ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తం మీద 2024 లోక్ సభ ఎన్నికలతో పార్టీ ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరిగితే రాజకీయపరమైన పొత్తులు ఆసక్తికరమైన మలుపులు తీసుకునే అవకాశం ఉంది. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించే అవకాశం కూడా లేకపోలేదు. 2023 సంవత్సరం ఆఖరులో దేశంలో 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్, మిజోరం, తెలంగాణ రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతాయి. వైఎస్ జగన్ అనూహ్యంగా సంచలన నిర్ణయం తీసుకొని అసెంబ్లీని రద్దు చేస్తే ఆరు నెలల ముందుగా ఈ ఐదు రాష్ట్రాలతో ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి మాస్టర్ స్ట్రోక్ కొట్టే సాహసం వైయస్ జగన్ చేస్తారా అన్నది ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది.

# వైఎస్ ఫ్యామిలీ రాజకీయాల్లో... చీలిక



విజయవాడ, ఏప్రిల్ 29 : ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా పవర్ ఫుల్ ఫ్యామిలీల్లో ఒకటి యెదుగూరి సందింటి కుటుంబం. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కుటుంబం అంతా ఏకతాటిపైన ఉండేది.కానీ ఆయన మరణం తర్వాత పరిస్థితి మారిపోయింది. కుటుంబంలో ఆధిపత్య పోరాటం క్రమంగా పెరిగి పెద్దదయింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్యతో మరితం జఠిలం అయింది. వైఎస్ వివేకానందరెడ్డి వ్యక్తిత్వంపై అవినాష్ రెడ్డి వర్గం నిందలు వేస్తూంటే... వాటిని షర్మిల ఖండించడం..సునీతకు అండగా నిలవడం సంచలనంగా మారింది. దీంతో వైఎస్ ఫ్యామిలీ రెండుగా విడిపోయిందని.. వచ్చే ఎన్నికల్లో ఓ వర్గం ఏదైనా పార్టీ తరపున బరిలో నిలిస్తే రాజకీయగా ఎన్నో మార్పులు వస్తాయన్న ప్రచారం ఊపందుకుంటోంది. వైఎస్ జగన్ సోదరి షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారు. ఆయన తల్లి విజయలక్ష్మి వైఎస్ఆర్‌సీపీ గౌరవ అధ్యక్షురాలి పదవికి రాజీనామా చేశారు. జగన్‌తో ఎలాంటి కార్యక్రమాల్లోనూ కనిపించడం లేదు. షర్మిల పార్టీకి అండగా ఉంటానని ప్లీనరీలోనే కన్నీటితో ప్రకటించారు. ఇప్పుడు తెలంగాణలో షర్మిలకు అవసరం అయినప్పుడల్లా రోడ్డు మీదకు వస్తున్నారు. కానీ షర్మిలకు సీఎం జగన్ వైపు నుంచి ఎలాంటి మద్దతూ రావడం లేదు. ఇద్దరి మధ్య గ్యాప్ ఉందని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. రాఖీ పండుగకు కూడా వారు కలుసుకోవడం లేదు. వైఎస్ సునీతతో పాటు షర్మిల కూడా జగన్ కు దూరమయ్యారు. అంటే కుటుంబంలోని సగం మంది జగన్ కు దూరమయ్యారన్న చర్చ జరుగుతోంది. భార్య భారతి తరపు బంధువులు మాత్రమే జగన్ వైపు ఉన్నారంటున్నారు. సోదరి షర్మిల జగన్ పై కోపంతో తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఆయనపై కోపం ఉంటే.. ఏపీలో పార్టీ పెట్టుకోవాలి కానీ తెలంగాణలో ఎందుకని చాలా మంది ప్రశ్నించారు కూడా. కారణం ఏదైనా ఏపీలో రాజకీయం చేయడానికి షర్మిల సిద్ధంగా లేరు. తన బతుకు అంతా ఇక తెలంగాణనేనని ఆమె ప్రకటించారు. అయితే వంద శాతం దీన్ని కొట్టి వేయలేమని.. గతంలో బ్రదర్ అనిల్ కుమార్ సమావేశాలు క్లారిటీ ఇచ్చారు. జగన్ పై అసంతృప్తితో ఆయన పలు సమావేశాలు నిర్వహించారు. సొంత పార్టీ పెడతారన్న ప్రచారం కూడా జరిగింది. తర్వాత ఆయన సైలెంట్ అయ్యారు. మరో వైపు వివేకానందరెడ్డి హత్య తర్వాత వైఎస్ ఫ్యామిలీలో చీలిక స్పష్టంగా కనిపిస్తోంది. వైఎస్ సునీత టీడీపీ తరపున పార్లమెంట్ బరిలో నిలుస్తారని పోస్టర్లు కూడా వెలిశాయి. అయితే ఆమె న్యాయం కోసం చేస్తున్నపోరాటంపై రాజకీయ ముద్ర వేయడానికి కుట్ర పన్నారని టీడీపీ నేతేలు ఆరోపిస్తున్నారు. టీడీపీతో సునీత రాజకీయంగా ఎలాంటి చర్చలు జరపలేదంటున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయో చెప్పడం కష్టమన్న అభిప్రాయం కడపలో జోరుగా సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో వైఎస్ ఫ్యామిలీ వర్సెస్ వైఎస్ ఫ్యామిలీ అన్నట్లుగా పోరు ఉండవచ్చని వైసీపీ నేతలు కూడా గట్టిగా నమ్ముతున్నారు. అందుకే బలమైన అభ్యర్థుల కోసం వైసీపీ నేతలు వెదుకుతున్నట్లుగా చెబుతున్నారు. కడప వైఎస్ఆర్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో అవినాష్ రెడ్డికి బదులుగా ఇతరులను బరిలోకి దింపుతారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఆ ఇతరులు బయట వ్యక్తులు కాదని.. వైఎస్ కుటుంబం లోని వారేనని అంటున్నారు. తల్లిని విజయలక్ష్మిని ఒప్పించి ఎంపీ సీటులో నిలబెడతారని.. లేదు జగన్ సతీమణి భారతి నిలబెడతారని కొందరు ప్రచారం చేస్తున్నారు. మరికొన్ని ఇతర పేర్లూ ప్రచారంలోకి వస్తున్నాయి. మొత్తంగా వైఎస్ వివేకానందరెడ్డి కేసు.. వైఎస్ ఫ్యామిలీలో చీలికలకు కారణం అవుతోంది. రాజకీయంగాను పెను?ర్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# చివరి 10 రోజులే కీలకం...

బెంగళూరు, ఏప్రిల్ 28, :కర్నాటక అసెంబ్లీ ఎన్నికల అంశం ఇప్పుడు యావత్ భారత దేశ ప్రజలను ఆకర్షిస్తుంది. గత ఐదేళ్లపాటు కర్నాటక రాజకీయాల్లో చోటు చేసుకున్న పరిణామాలు, ప్రధాన రాజకీయ పార్టీలు బిజెపి, కాంగ్రెస్, జనతాదళ్ సెక్యులర్ అనుసరించిన వ్యూహాలను దగ్గరనుంచి పరిశీలించిన వారు.. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కన్నడ ఓటర్లు ఎవరి పట్ల సానుకూలత కనబరుస్తారన్నది ఆసక్తిగా చూస్తున్నారు. 2018 లో జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ మ్యాజిక్ మార్కును దాటకపోవడంతో.. ఆ తర్వాత ఐదేళ్లపాటు కన్నడ నాట పలు రాజకీయపరమైన మార్పులు చోటుచేసుకున్నాయి. అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించిన భారతీయ జనతా పార్టీ.. కాంగ్రెస్ శాసనసభా పక్షాన్ని చీల్చి మరి కర్నాటకలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కొన్ని నెలల పాటు క్యాంపు రాజకీయాలతో కొనసాగిన కర్ణాటక పాలిటిక్స్ అప్పట్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా కనిపించాయి. ఎట్టకేలకు కోర్టుల తీర్పులు, వ్యూహాల ఫలితాల కారణంగా గత రెండేళ్లుగా కర్నాటకలో బిజెపి ప్రభుత్వం కొనసాగుతోంది. ఎన్నో మంత్రాంగాల తర్వాత దక్కించుకున్న కర్నాటక పాలనా పగ్గాలను తిరిగి చేపట్టేందుకు తాజా ఎన్నికలలో బిజెపి యధాశక్తి ప్రయత్నిస్తుంది. అయితే వ్యూహాల్లో భాగంగా బిజెపి చాలామంది సిట్టింగులకు మళ్ళీ అవకాశం కల్పించలేదు. అదే సమయంలో సీనియర్ నేతలకు కూడా మొండి చేయి చూపాల్సి వచ్చింది. కన్నడ రాజకీయ దిగ్గజం యడియూరప్ప తన కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం తాను త్యాగాలకు సిద్ధమయ్యారు. పార్టీ అధిష్టానం నిర్దేశించిన పనులకే పరిమితమై పార్టీనే అంటిపెట్టుకొని ఉన్నారు. ఆయన ప్రభావం లింగాయత్‌లపై కచ్చితంగా వుంటుంది. పైకి నర్మగర్భంగా వుంటున్న యడియూరప్ప తమ సామాజిక వర్గానికి అంతర్లీనంగా ఎలాంటి సందేశం పంపుతారన్నదిపుడు కీలకం. ఆయన పార్టీ పట్ల విధేయతను కొనసాగిస్తే లింగాయత్ సామాజిక వర్గం బిజెపిని వీడదు. లేకపోతే బిజెపి భారీ మూల్యాన్నే చెల్లించుకోవాల్సి వస్తుంది. యడియూరప్ప సంగతిలా వుంటే.. గతంలో ముఖ్యమంత్రి పదవినిచ్చిన బిజెపి అధిష్టానం? తాజా ఎన్నికల్లో తనకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో జగదీష్ షట్టర్ లాంటి సీనియర్ నేతలు పార్టీని వీడిపోయారు. కర్నాటక కోస్టల్ ఏరియాలో తమకు బాగా పట్టున్న ప్రాంతంలో ఇప్పుడు బిజెపి కొంత బలహీనంగా కనిపిస్తోంది. ఇవన్నీ ఇలా ఉంటే తాజాగా వెల్లడైన ప్రీపోల్ సర్వేలు కర్నాటకలో మరోసారి హంగ్ అసెంబ్లీని సూచిస్తున్నాయి. టీవీ9–సి ఓటర్ సర్వే మినహాయించి మిగిలిన అన్ని సర్వేలు కర్నాటకలో హంగ్ అసెంబ్లీ ఏర్పడబోతోందని చాటాయి. టీవీ9–సి ఓటర్ సర్వే మాత్రం మిగిలిన సర్వేలకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ దక్కుతుందని అంచనా వేసింది. టీవీ9–సీ ఓటర్ సర్వే ప్రకారం తాజా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 106 నుంచి 116 స్థానాలు, భారతీయ జనతా పార్టీ 79 నుంచి 89 స్థానాలు, జెడిఎస్ పార్టీ 24 నుంచి 34 స్థానాలను గెలుచుకుంటాయని వెల్లడించింది.224 అసెంబ్లీ స్థానాలు ఉన్న కర్నాటకలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 113 మ్యాజిక్ మార్కును దాటాల్సిన అవసరం ఉంది. అయితే తాజాగా వివిధ జాతీయ మీడియా సంస్థలు వెల్లడించిన సర్వేల ప్రకారం చూస్తే అక్కడ ఏ పార్టీ కూడా మేజిక్ మార్క్ అయిన 113 నెంబర్ను దాటే సంకేతాలు కనిపించడం లేదు. ప్రస్తుత ఎన్నికల్లో కర్నాటకలో బిజెపి, కాంగ్రెస్, జేడీఎస్ మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. ఇందులో జెడిఎస్ దక్షిణ కర్నాటక ప్రాంతంలో కొన్ని జిల్లాలకే పరిమితం కాగా కాంగ్రెస్, బిజెపి మాత్రం నువ్వా నేనా అన్నట్లుగా పోరాడుతున్నాయి. చాలా అసెంబ్లీ నియోజకవర్గాలలో సై అంటే సై అని తలబడుతున్నాయి. అయితే తాజాగా వెల్లడైన సర్వే గణాంకాలు మూడు పార్టీలను కొంత నిరాశలో పడేసినట్లు కనిపిస్తోంది. ఏ పార్టీకి మెజార్టీ రాబోదని ఈ సర్వేలు వెల్లడించడంతో మే 13 ఎన్నికల ఫలితాల తర్వాత జెడిఎస్ పార్టీ రోల్ ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. జేడీఎస్ మరోసారి కింగ్ మేకర్ కాబోతోందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లోను ఇలాంటి ఫలితాలే రాగా కాంగ్రెస్, జెడిఎస్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అయితే ఆ ప్రభుత్వం ఎంతో కాలం కొనసాగలేదు. బిజెపి నెలల తరబడి సాగించిన మంత్రాంగంతో సంకీర్ణ ప్రభుత్వం కూలిపోయి, బిజెపి ప్రభుత్వం ఏర్పడింది. ప్రస్తుతం అధికార పార్టీగా బిజెపి ఈ ఎన్నికల్లో తలపడుతుంది. సిట్టింగ్ సీఎం బసవరాజ్ బొమ్మైకి ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి.వివిధ సంస్థలు నిర్వహించిన ప్రీ పోల్ సర్వేలను పరిశీలిస్తే? ది ఏషియా నెట్ సువర్ణ న్యూస్ జన్‌కీ బాత్ సర్వే ప్రకారం బిజెపి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించబోతోంది. బీజేపీకి 98 నుంచి 109 సీట్లు, కాంగ్రెస్ పార్టీకి 89 నుంచి 97 సీట్లు, జేడీఎస్ కు 28 నుంచి 39 సీట్లు దక్కుతాయని ది ఏషియానెట్ సువర్ణ న్యూస్ జన్‌కీ బాత్ సర్వే వెల్లడించింది. ది న్యూస్ ఫస్ట్ మాట్రిజ్ సర్వే ప్రకారం బిజెపి 96 నుంచి 106 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 84 నుంచి 94 స్థానాలు, జెడిఎస్ పార్టీ 29 నుంచి 34 స్థానాలు దక్కించుకోనున్నాయి.

## ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికిన క్రింది తరగతి విద్యార్థులు



ఏర్పేడు ప్రజాపాలన ప్రతినిధి: ఏర్పేడు మండలం పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికిన క్రింది తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు. పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థిని ,విద్యార్థులు అందరూ ఆటపాటలతో సమయాన్ని ఆనందంగా గడిపారు. ఈ పాఠశాల వార్షికోత్సవ ముఖ్య అతిథులు సర్పంచ్ జయరామయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఈశ్వర్, అరుణ కళ, ఉపాధ్యాయులు జయచంద్ర, గిరిధర్, ఇందిరా లక్ష్మి, కుమారస్వామి, స్వర్ణలత, సిఆర్పిమునీంద్ర తదితరులు మరియు గ్రామ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వార్షికోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు.

## మే 5న నిడమర్రు టిడ్కో గృహ ప్రవేశాలు

### ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ ఎం. హెచ్ పరిశీలన



మంగళగిరి, ఏప్రిల్ 29 (ప్రజా పాలన ప్రతినిధి): మంగళగిరి– తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోఉన్న నిడమర్రు టిడ్కో గృహ ప్రవేశాలు మే ఐదో తేదీన నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నిడమర్రు టిడ్కో గృహ సముదాయంలో అధికారులతో వారు సమీక్షించి, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిడమర్రు టిడ్కో నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. 300 చదరపు అడుగులు, 365 చదరపు అడుగులు, 430 చదరపు అడుగులు చొప్పున నిడమర్రు లో మొత్తం 544 ఇళ్లను నిర్మించారన్నారు. ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో మే ఒకటో తేదీన టిడ్కో గృహ ప్రవేశాలు చేసేలా నిర్ణయించగా.. మే 5న మంచి ముహూర్తం ఉన్న నేపథ్యంలో అదే రోజు లబ్ధిదారుల గృహ ప్రవేశాలకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టిడ్కో గృహాలకు తాగునీరు, విద్యుత్ సదుపాయం పనులు కూడా తుదిదశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే టిడ్కో సముదాయంలో నాలుగు బోర్లు వేసి తాగునీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఎస్ఈ కోటేశ్వరరావు, నగర పాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, డీసీపీ మహాలక్ష్మీ దొర, ఏసీపీ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఈసీ విజయ్ కుమార్, పలువురు టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

## సూర్యలంక సముద్ర తీర ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాం



బాపట్ల ప్రజాపాలన రూరల్‌బీ ఏప్రిల్ 29: బాపట్ల సూర్యలంక ప్రాంతాన్ని టూరిజం హబ్ గా తయారు చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. శనివారం రోజా బావన్నారాయన స్వామి గుడిలో ప్రత్యేక పూజలొ పాల్గొని అనంతరం బాపట్ల మండలం అడవి పాలెంలో వి. రిసార్ట్స్ ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాపట్ల సూర్యలంక ప్రాంతంలో టూరిజం ప్రదేశంగా విస్తరించడానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. సూర్యలంక ప్రాంతంలో ఉన్న 25 ఎకరాల అటవీశాఖ భూముల్లో రీస్టార్ట్ నిర్మించడానికి భూములు పరిశీలించడము జరిగిందన్నారు. దీనికి సంబంధించిన డి.పి.ఆర్ ప్రభత్వాని పంపడం జరిగిందన్నారు. సూర్యలంక హరిత రిసార్ట్స్ లో మరో 4 అదనపు సూట్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో బాపట్ల, చీరాల పట్టణాలు జంటనగరాలుగా రాబోయే రోజుల్లో తయారు అవుతాయన్నారు. బాపట్ల నుండి ఆడవిపాలెం మీదుగా జాతీయ రహదారి 216 వరకు 4 లైన్ ల రహదారిగా 135 కోట్ల రూపాయలతో నిర్మించడానికి ముఖ్యమంత్రి ఆమోదించారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగ%శీ% సురేష్ , చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణ మూర్తి, చీరాల వై.సి.పి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్,వి.రిసార్ట్స్ ప్రతినిధి సందీప్, జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



ఏలూరు ప్రజా పాలన ప్రతినిధి : ఏలూరు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీ జీ హెచ్) లో అవసరాలు కనుగుణంగా ఆధునిక మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ (హెచ్ డి ఎస్) కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ . వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన హెచ్ డి ఎస్ సమావేశం జరిగింది. సమావేశంలో అజెండాను జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కేవీపీ విజయ్ కుమార్ కమిటీ ముందు వుంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి విభాగం ద్వారా పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడం పై విభాగాది పతులు దృష్టి సారించాలన్నారు. రోగులకు అందించే ఆహారాన్ని నాణ్యతను పాటిస్తున్నారా లేదా ఆర్ఎంవో ప్రతిరోజు ఆహారాన్ని తిని, టెస్ట్ చేసి మెడికల్ ప్రిన్సిపాల్ కు రిపోర్టు పంపాలని ఆదేశించారు. రోగులతో పాటు వచ్చే కుటుంబీకులకు వేచి ఉండే హాల్ ను రూపకల్పన చేసి ప్రతిపాదనలు పంపించాలని ఏపీ ఎం ఎస్ ఐ డి సి ఈ ఈ కె ఉమాశంకర్ ను ఆదేశించారు. డాక్టర్లు సరైన సమయానికి విధులకు హాజరు అవ్వాలని అన్నారు. ఆస్పత్రి పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కెమెరాలు అమర్చడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్ హాస్టల్ ఏర్పాటుకు సంబంధించిన సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ స్థలాల ప్రతిపాదనలపై ఆయన చర్చించారు. మరుగుదొడ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, ఆసుపత్రి లో పారిశుద్ధ్యం పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. హెచ్ డి ఎస్ సభ్యులు తరచూ ప్రభుత్వ ఆసుపత్రిలోని వార్డులను పరిసరాలను పర్యవేక్షించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఎంబి భీమేశ్వర్ , డి ఎం హెచ్ వో డాక్టర్ ఆశ, డి సి హెచ్ ఎస్ ఏవిఆర్ మోహన్. ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ పేరుమీద చలివేంద్రం ప్రారంభించిన జనసేన పార్టీ...




రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం: మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలోని యూనియన్ బ్యాంకు సమీపంలో మెయిన్ రోడ్డు ప్రక్కన జనసేన పార్టీ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ పేరు మీద ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ ఇప్పటివరకు నాయకులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ వారి సొంత జేబుల్లో నుండి డబ్బులు తీసి ఖర్చు పెట్టకపోయినా వారి పేరుతో పథకాలు ప్రారంభించి సొంత డబ్బా కొట్టుకోవడం అలవాటైపోయిందని విమర్శించారు. దేశభక్తుడైన జనసేన పార్టీ అధినేత శ్రీ కె పవన్ కళ్యాణ్ గారు ప్రజల బాగోగులుకై పాటుపడినటువంటి వ్యక్తుల పేరు మీద పథకాలు ప్రవేశపెట్టాలని భావించారని అందులో భాగంగానే ఈ వేసవికాలంలో రాష్ట్రమంతటా డొక్కా సీతమ్మ పేరుపై ఉచిత మంచినీటి చలివేంద్రాలు ప్రారంభించాలని జనసేన పార్టీ క్యారెక్టర్ ను ఆదేశించినట్లు చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు రాజుపాలెం మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇక్కడ మంచినీటి చలివేంద్ర ప్రారంభించడం అభినందనీయమన్నారు. పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసం, ఆయన రాష్ట్ర అభివృద్ధి కోసం పడుతున్న తపనను గుర్తించి ప్రజలందరూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజుపాలెం గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు వావివాల గోపాలకృష్ణయ్య వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వావివాల గోపాలకృష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నారపు శెట్టి కోటేశ్వరరావు, పగడాల నరసింహారావు, పెమ్మా రమేష్, చెవుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు గిట్టుబాటు ధర అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం: ముద్దరబోయిన




నూజివీడు, ఏప్రిల్ 28, ప్రజాపాలన ప్రతినిధి: ధరల స్థితికరణ నిధిని ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులకు మాత్రం గిట్టుబాటు ధర అందించడంలో పూర్తిగా విఫలమవుతోందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ముక్కెళ్ళపాడు గ్రామంలో మొక్కజొన్న రైతుల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆర్బికేల ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలని, అదేవిధంగా రైతు సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆర్బికేలను రైతు సంక్షేమానికి కాక వ్యాపార సంస్థలుగా ప్రభుత్వం మార్చిందని, అలాకాకుండా ఆర్బికేల ద్వారా రైతుకు మేలు చేసేలా పంట కొనుగోలను చేపట్టి రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించడంతోపాటు తక్షణం చెల్లింపులను సైతం చేయాలన్నారు. మొక్కజొన్నకు ప్రభుత్వం ప్రకటించిన ధర 1,960 రూపాయలు అయితే వాస్తవంగా రూ.1,750 లకు కొనుగోలు చేయడం దారుణమన్నారు. వాతావరణ ఆధారిత పంటల బీమాను కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న వాటిని క్షేత్రస్థాయిలో రైతులకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ పరిస్థితుల్లోనే వ్యవసాయ ఉద్యానవన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన విమర్శించారు. మామిడి పంటకు మంగు సోకడం వలన మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని, వెంటనే మామిడి రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ద్వారా నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకట రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు అక్కినేని బెనర్జీ, నియోజకవర్గ టిడిపి నాయకులు నూతక్కి వేణు, ముక్కెలపాడు గ్రామపార్టీ అధ్యక్షులు కోనేరు సుబ్బయ్య ప్రసాద్, యూనిట్ ఇంచార్జ్ పర్వతనేని సాయికృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బడిపాటి ప్రభాకర్ రావు, ముందాడ తిరుపతిరావు, వీరమాచినేని సత్యనారాయణ, అన్నే సురేష్, వెంట్రపాటి వేణు, రైతులు పాల్గొన్నారు.

## లోకేష్ సహకారంతో 35 మందికి కుట్టుమిషన్లు పంపిణీ.. స్త్రీ శక్తి పేరిట మహిళల ఆర్థికాభ్యున్నతికి తోడ్పాటు

మంగళగిరి, ఏప్రిల్ 29 (ప్రజా పాలన ప్రతినిధి) : ఉపాధి కోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందాలని, తమ సొంత కాళ్ళపై నిలబడాలన్న ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల పేర్కొన్నారు. స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి రూరల్, పట్టణంలో 60 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 9వ బ్యాచ్‌కు చెందిన 35 మంది మహిళలకు శనివారం తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వింజమూరి ఆషాబాల మాట్లాడుతూ మహిళలు ఇంటి దగ్గరే ఉండి పని చేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి యువనేత లోకేష్ ఆసరా కల్పిస్తున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి కార్యక్రమాన్ని నియోజకవర్గ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, తెలుగు మహిళ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, అంగన్వాడీ సెల్ నియోజకవర్గ అధ్యక్షురాలు గడ్డం లక్ష్మి,మాజీజడ్పీటీసీకట్టిపొగురత్మాణిక్యం పాల్గొన్నారు.




**బాపట్ల మండలం చెర్వు జమ్ములపలెం నివాసి గవిని.శ్రీనివాసరావు,తన కుమారుడు గవీని. హరతేజ యాదవ్ నాల్గవ జన్మదినం సందర్భంగా గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద గల సాయిబాబా మందిరం వద్ద పేదలకు అన్నదానం చేశారు. గతంలో కూడా అనేక సార్లు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.వారి సర్వీస్ కు ఉపాధ్యాయ పార్స్ స్టేట్ ప్రెసిడెంట్ మేకల.సుబ్బారావు యాదవ్ అభినందలు తెలిపినారు.**



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


## సంపాదకీయం

ఆదివారం 30, ఏప్రిల్ 2023

# ఓపెన్ యాక్సెస్ డెవలపర్లకిచ్చే రాయితీలు ఎవరు భరించాలి ?

విద్యుత్ డెవలపర్లకు ప్రభుత్వం రాయితీలు, మినహాయింపులు, ప్రోత్సాహకాలు కల్పిస్తే, అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించాలి. అయితే, ప్రభుత్వ విధానాలలో గాని, వాటికి అనుగుణంగా ఎ.పి.ఇ.ఆర్.సి జారీ చేసిన రెగ్యులేషన్లలోగాని అలా స్పష్టం చేయకుండా దాటవేశాయి. దానితో ఆ భారాలన్నీ డిస్కాంలపై, అంటే వాటి వినియోగదారులపై పడుతున్నాయి. ఓపెన్ యాక్సెస్ కింద డెవలపర్లు ఇతరులకు అమ్మే విద్యుత్ లావాదేవీలతో డిస్కాంలకు, వాటి వినియోగదారులకు ఎలాంటి సంబంధం లేదు. రాష్ట్ర ప్రభుత్వం 2015 ఫిబ్రవరిలో ప్రకటించిన పవన, సౌర విద్యుత్ విధానాలలో ఆ ప్రాజెక్టుల డెవలపర్లు విద్యుత్‌ను డిస్కాంలకు, స్వంత వినియోగానికి, ఓపెన్ యాక్సెస్ కింద విద్యుత్‌ను ఇతరులకు అమ్ముకునేందుకు సంబంధించి అనేక రాయితీలను ప్రకటించింది. ఆ విధానాల స్థానంలో 2019 జనవరి మొదటి తేదీన రాష్ట్ర ప్రభుత్వం సౌర, పవన, సౌర పవన మిశ్రమ విద్యుత్ విధానాలను ప్రకటించింది. అంతకు ముందు ఈ ప్రాజెక్టులకు ప్రకటించిన రాయితీలను, ప్రోత్సాహకాలను, మినహాయింపులను ఉపసంహరిస్తూ, ప్రభుత్వం 2019 నవంబరు 18న 35వ నంబరు జీవో జారీ చేసింది. ఎ.పి డిస్కాంల క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, వాటి ఆర్థిక పరిస్థితిని పటిష్టం చేసేందుకు అమలులో ఉన్న విధానాలను ఆ విధంగా సవరించినట్లు జీవోలో ప్రభుత్వం పేర్కొంది. గత విధానాలకు అనుగుణంగా ఎ.పి.ఇ.ఆర్.సి ఆనాడు చేసిన రెగ్యులేషన్లను సవరించాలని కోరుతూ డిస్కాంల తరపున ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ దాఖలు చేసిన అయిదు పిటిషన్లపై కమిషన్ 2020 మార్చిలో బహిరంగ విచారణ ప్రక్రియను చేపట్టింది. రాయితీలు, ప్రోత్సాహకాలను గతం నుండి అమలులోకి వచ్చే విధంగా ఉపసంహరించటాన్ని సవాలు చేస్తూ కొందరు డెవలపర్లు హైకోర్టు నుండి కమిషన్ విచారణపై స్టే పొందారు. ఆ తరువాత, 35వ నంబరు జీవో లో చేసిన సవరణలు ఆ తరువాత కాలంలో అమలులో ఉంటాయని, 2019 నవంబరు 18వ తేదీ తరువాత నెలకొల్పే పునరుత్పత్తి విద్యుత్ (ఆర్ఈ) ప్రాజెక్టులకు ఆ సవరణలు (ప్రోత్సాహకాలు, రాయితీల ఉపసంహరణ) వర్తిస్తాయని పేర్కొంటూ 2021 మార్చి ఒకటవ తేదీన 1వ నంబరు జీవోను ప్రభుత్వం జారీ చేసింది. 2015 విధానాలలో ప్రసార, వీలింగ్ ఛార్జీల మినహాయింపు, బ్యాంకింగ్ సదుపాయం (తమకు మిగులుగా ఉన్న విద్యుత్‌ను డిస్కాంలకు ఇచ్చి, కమిషన్ నిబంధనలలో పేర్కొన్న కాలంలో తిరిగి తీసుకొనటం లేదా కమిషన్ నిర్ణయించిన మొత్తాన్ని ఆ విద్యుత్‌కు పొందటం), పంపిణీ నష్టాల నుండి మినహాయింపు, ఇతరులకు అమ్మే విద్యుత్‌పై క్రాస్ సబ్సిడీ సర్చార్జి, అదనపు సర్చార్జి చెల్లింపు నుండి మినహాయింపు, వాణిజ్యపరంగా పనిచేయటం ప్రారంభమైన తేదీకి ముందు గ్రిడ్ లోకి పంపిన విద్యుత్‌ను బ్యాంకు చేసిన విద్యుత్‌గా పరిగణించటం, ఈ ప్రాజెక్టుల ఓపెన్ యాక్సెస్ జనరేటర్లు ఒక రోజు ముందు వీలింగ్ షెడ్యూలును ప్రకటించనవసరం లేదని, ఆ ప్రాజెక్టులు గ్రిడ్‌లో చేర్చిన విద్యుత్‌ను షెడ్యూలు చేసిన విద్యుత్‌గానే భావించాలని, ఓపెన్ యాక్సెస్ జనరేటర్లు వాస్తవంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను షెడ్యూలు ఉత్పత్తిగా పరిగణించటం ఆ రాయితీలు, ప్రోత్సాహకాలలో ఉన్నాయి. వాటి వల్ల తమకు సాంకేతికంగా సమస్యలు వస్తున్నాయని, ఆర్థికంగా భారాలు పడుతున్నాయని డిస్కాంలు తమ పిటిషన్లలో వివరించాయి. విద్యుత్ డెవలపర్లకు ప్రభుత్వం రాయితీలు, మినహాయింపులు, ప్రోత్సాహకాలు కల్పిస్తే, అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరించాలి. అయితే, ప్రభుత్వ విధానాలలో గాని, వాటికి అనుగుణంగా ఎ.పి.ఇ.ఆర్.సి జారీ చేసిన రెగ్యులేషన్లలోగాని అలా స్పష్టం చేయకుండా దాటవేశాయి. దానితో ఆ భారాలన్నీ డిస్కాంలపై, అంటే వాటి వినియోగదారులపై పడుతున్నాయి. ఓపెన్ యాక్సెస్ కింద డెవలపర్లు ఇతరులకు అమ్మే విద్యుత్ లావాదేవీలతో డిస్కాంలకు, వాటి వినియోగదారులకు ఎలాంటి సంబంధం లేదు. ప్రభుత్వమే ఆ భారాల మొత్తాన్ని భరించాలని రెగ్యులేషన్లను సవరించి, అమలు చేయాలని కోరినా, గత కమిషన్ పట్టించుకోలేదు. డిస్కాంల పిటిషన్లపై ఆరు సార్లు లిఖిత పూర్వకంగా మేము దాఖలు చేసిన నివేదనలలో ఈ అంశాన్ని వివరంగా లేవనెత్తినా, ప్రస్తుత కమిషన్ కూడా దానిని పట్టించుకోలేదు. రాయితీలు, ప్రోత్సాహకాల ఉపసంహరణ 2019 నవంబరు 18 తరువాత నెలకొల్పిన ప్రాజెక్టులకు వర్తిస్తుందని ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టుకు సమర్పించామని, ఆ కేసు ముగిసిందని డిస్కాంల తరపు సీనియర్ న్యాయవాది పి.శివరావు కమిషన్ దృష్టికి తెచ్చారు. ఈ నెల 21న ఇచ్చిన ఉత్తర్వులో కమిషన్ డెవలపర్లు, వారి సంఘాలు చేసిన నివేదనలను, డిస్కాంలు చేసిన వాదనలను పొందుపరిచింది. ప్రజా ప్రయోజనం దృష్ట్యా మేము చేసిన వివరమైన లిఖిత పూర్వక నివేదనలను పూర్తిగా విస్మరించి, గత నెల 15న జరిగిన బహిరంగ విచారణలో బ్యాంకింగు సదుపాయం కొనసాగించాలని డిస్కాంలు ప్రతిపాదించటంపై మౌఖికంగా మేము గట్టి అభ్యంతరం తెలపడాన్ని, బ్యాంకింగు సదుపాయాన్ని ఉపసంహరించాలని కోరటాన్ని మాత్రమే కమిషన్ తన ఉత్తర్వులో పొందుపర్చింది. ఆ రోజు బహిరంగ విచారణలో ఇతరులెవరూ వాదనలు చేయలేదు. బ్యాంకింగు సదుపాయం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులకు సంబంధించి డిస్కాంల నివేదనలను తగు సమయంలో నియంత్రణ ప్రక్రియ ద్వారా సమగ్ర డీవియేషన్ సెటిల్మెంట్ రెగ్యులేషన్‌ను జారీ చేసేటపుడు పరిగణిస్తామని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది. బ్యాంకింగు సదుపాయాన్ని ఉపసంహరించాలన్న నివేదనను అంగీకరించటం లేదని పేర్కొంది. విచారణ సందర్భంగా పై రాయితీలు, ప్రోత్సాహకాల ఉపసంహరణ 2019 నవంబరు 18 తరువాత నెలకొల్పే ప్రాజెక్టులకు వర్తిస్తుందని ఉత్తర్వు ఇవ్వాలని డిస్కాంల న్యాయవాది కోరగా, దానికి వేరే పిటిషన్ దాఖలు చేయాలని చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి చెప్పారు. కమిషన్ విచారణ జరుపుతున్న పిటిషన్లు దాఖలు చేసింది అందుకోసమేనని శివరావు స్పష్టం చేశారు. అయితే, కమిషన్ తన ఉత్తర్వులో ఆ విధంగా ప్రోత్సాహకాల ఉపసంహరణ అమలులోకి వస్తుందని పేర్కొనలేదు. పైగా, డిస్కాంలు కోరినట్లు 2005, 2006 నాటి రెండవ నంబరు రెగ్యులేషన్లను సవరించాల్సిన అవసరం లేదని కమిషన్ తన ఉత్తర్వులో పేర్కొంది. ప్రభుత్వ విధానాల ప్రకారం రెగ్యులేషన్లు చేస్తున్న, వాటిని కొనసాగిస్తున్న కమిషన్ ప్రభుత్వ విధానాల ప్రకారమే పై విధంగా ప్రోత్సాహకాలు, రాయితీల ఉపసంహరణ అమలుకు కూడా నిబంధనలను సవరిస్తూ ఉత్తర్వులనీయాలి. తనంత తాను అలా ప్రోత్సాహకాలను కల్పించటానికి, ఉపసంహరించటానికి కమిషన్‌కు అధికారం లేదని ఆచరణ నిర్ధారిస్తున్నది. ప్రభుత్వం అలా రాయితీలను కల్పిస్తూ విధానాలను ప్రకటించినపుడు, అందుకయ్యే ఆర్థిక భారాన్ని డిస్కాంల వినియోగదారులపై మోపకుండా ప్రభుత్వమే భరించాలని కూడా కమిషన్ స్పష్టం చేయాలి.

# కార్పొరేట్ల గుప్పెట్లోకి సహకార డెయిరీలు




మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం వాగ్దానం చేసిన సహకార సమాఖ్య వాదం బలవంతపు సమాఖ్య వాదంగా మారిపోయింది. 2019 నుంచి జరిగిన సంఘటనలను పరిశీలిస్తే గుజరాత్‌కు చెందిన కోఆపరేటివ్ అమూల్ డెయిరీ ఇతర రాష్ట్రాలకు విస్తరించడం ద్వారా ప్రైవేటు కార్పొరేట్ పెట్టుబడి ప్రవేశిస్తున్న క్రమం బిజెపి సహకార ఫెడరలిజం అసలు రంగు బయట పెడుతుంది. కొత్తగా మోడీ సర్కారు కేంద్రంలో సృష్టించిన సహకార మంత్రిత్వశాఖకు ఇన్‌ఛార్జిగా ఉన్న హెూం మంత్రి అమిత్‌షా, కర్ణాటకలోని మాండ్యాలో పర్యటిస్తూ గుజరాత్‌కు చెందిన కోఆపరేటివ్ డెయిరీ అమూల్‌లో కర్ణాటక రాష్ట్ర సహకార డెయిరీ నందినిని విలీనం చేయాలన్న ఉద్దేశాన్ని బహిరంగపరిచారు. షా ప్రకటనపై కర్ణాటకలో రైతులే కాకుండా అన్ని రాజకీయ పార్టీల నుంచీ తీవ్ర వ్యతిరేకత వచ్చింది. బిజెపి రాజకీయంగా ఒంటరిపాటుకు గురైంది. దాంతో కర్ణాటక బిజెపి ముఖ్యమంత్రి బొమ్మరు వివరణిస్తూ దేశంలోనే అతిపెద్ద సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాలైన అమూల్, నందిని మధ్య సహకారం కోసం షా పిలుపునిచ్చారన్నారు. విలీనం ప్రతిపాదన లేదన్నారు. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 5న అమూల్ తన ట్విటర్‌లో బెంగళూరు నగరంలో అమూల్ పాలు, పెరుగును ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించి మరోమారు అమూల్- నందిని విలీనంపై చర్చను లేవదీసింది. అమూల్‌లో నందినిని విలీనం చేయడం, లేదంటే కర్ణాటకలో నందినికి సమాంతరంగా అమూల్ నెట్‌వర్క్‌ను చొప్పించడం ద్వారా స్థానికంగా నందినిని ధ్వంసం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకుందని ఇప్పుడు కర్ణాటక ప్రజలు నమ్ముతున్నారు. ఈ నమూనాను తతిమ్మా రాష్ట్రాల్లో కూడా అమలు చేయడానికి కేంద్రం అడుగులేస్తోంది.

### స్వేచ్ఛగా కార్పొరేట్ల ప్రవేశం

కర్ణాటక రాష్ట్రం గుజరాత్ రాష్ట్రానికి ఆనుకొని లేదు. గుజరాత్, బెంగళూరు మధ్య పాల రైళ్లు కూడా లేవు. కర్ణాటక మార్కెట్‌లో చాలా కాలంగా ఉన్న ప్యాకేజి, ప్రాసెస్ చేసిన పాల ఉత్పత్తులు ఉండగా, బెంగళూరు మార్కెట్‌లో తాజా అమూల్ పాలు, పెరుగు అమ్మకాలపై స్థానిక సహకార డెయిరీలలో భయాలు కలుగుతున్నాయి. ఇది అమిత్‌షా నేతృత్వంలోని సహకార మంత్రిత్వ శాఖ నిజమైన ఉద్దేశాల గురించి తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఒక సహకార సంస్థను మరొక సహకార సంస్థ కబళించడం సహకార స్ఫూర్తికి విరుద్ధం. కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వంకానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకానీ అమూల్, నందిని విషయంలో బహిరంగంగా చెప్పేవాటి కంటే దాచిపెట్టేవే ఎక్కువ. కర్ణాటక బిజెపి ప్రభుత్వం నందినికి అనుకూలమనడం కేవలం నటన మాత్రమే. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) బ్రాండ్ పేరు నందిని. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో అత్యంత శక్తిమంతమైన యూనియన్లతో ఏర్పడ్డ ఫెడరేషన్. దాదాపు 25 లక్షల మంది రైతులు ఉపాధి పొందుతున్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.25 వేల కోట్ల టర్నోవర్ నమోదు చేసింది. దేశంలో అమూల్ తర్వాత నందిని మాత్రమే పెద్ద టర్నోవర్ కలిగి ఉంది. ఆ ఏడాది అమూల్ టర్నోవర్ రూ.65 వేల కోట్లు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం దేశంలో రూ.15 లక్షల కోట్ల పాల వ్యాపారం జరుగుతోంది. దీనిలో 10 శాతం మాత్రమే వ్యవస్థీకృత రంగంలో ఉంది. పాల రంగంలో ప్రైవేటు పెట్టుబడి ప్రవేశించేందుకు అనుకూలంగా ఉండే సరికొత్త మోడల్ రావాలని ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు ప్రతిపాదిస్తున్నాయి. 2019లో కేంద్రంలో రెండవ తడవ అధికారంలోకొచ్చిన బిజెపి సర్కారు పాల సహకార వ్యవస్థలో స్వేచ్ఛగా కార్పొరేట్ల ప్రవేశం కోసం, సహకార డెయిరీల విచ్ఛిన్నానికి సరికొత్త నమూనా అమలుకు సిద్ధమైంది. పాలల్లో ప్రైవేట్లు గరిష్ట లాభాలు పొందేందుకు ఈ నమూనా సులభతరం చేస్తుంది.

### మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్స్

భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ ప్రకారం సహకార సంస్థలు రాష్ట్రాల జాబితాలోకొస్తాయి కాబట్టి సహకార కార్యకలాపాలు రాష్ట్ర, ప్రైవేటు రెండింటిలోనూ, మూడవ రంగ స్వయంప్రతిపత్తిగా నిర్వహించబడతాయి. అవి ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం పని చేస్తాయి. సంస్థలో పెట్టుబడితో నిమిత్తం లేకుండా ఒక వ్యక్తికి ఒక ఓటు ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో నడుస్తున్న పెద్ద పెద్ద కోఆపరేటివ్స్‌లోకి భారీ ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాలంటే కేంద్ర ప్రభుత్వ పాలనా పర్యవేక్షణ అసరమని తొలుత యుపిఎ సర్కారు భావించి, రాజ్యాంగానికి 97వ సవరణ చేయగా సుప్రీంకోర్టు కొట్టేసింది. కానీ కేంద్రం ఆధ్వర్యంలో బహుళ రాష్ట్ర సహకార సంఘాల ఏర్పాటుకు అనుమతించింది. సహకార వ్యవస్థలో కార్పొరేట్ల ప్రత్యక్ష, పరోక్ష పెట్టుబడి మోడీ రెండోసారి అధికారంలోకొచ్చే వరకు వేచి ఉండాల్సి వచ్చింది. కార్పొరేట్ మధ్యవర్తిత్వ, నియంత్రిత రైతు ఉత్పత్తిదారు సంస్థల ఏర్పాటుకు మూడు నల్ల వ్యవసాయ చట్టాలతో కఠోర ప్రయత్నం జరిగింది. రైతుల చారిత్రాత్మక పోరాటం కారణంగా మూడు వ్యవసాయ చట్టాలూ రద్దయినప్పటికీ రాష్ట్ర వ్యవసాయ చట్టాలలో ఇటువంటి నిబంధనలున్నాయి. పాల సహకార సంస్థలతో సహా ఇతర సంస్థల కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా వెల్లువెత్తుతున్న రైతుల ప్రతిఘటనను అధిగమించేందుకు మోడీ ప్రభుత్వం అనేక 'వినూత్న' మార్గాలను అనుసరిస్తోంది. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొంటే అమూల్ ఇతర రాష్ట్రాలకు విస్తరించడం, దాని ద్వారా ప్రైవేటు కేపిటల్ ప్రవేశం అసలు కథ బోధ పడుతుంది. 2019లో బహుళ దేశ ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం (ఆర్‌సిఇపి) చర్చల్లో ఈ ప్రక్రియను గుర్తించవచ్చు. ఆర్‌సిఇపి చర్చల్లో ముఖ్యమైన వివాదాల్లో ఒకటి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి ప్రపంచ పాడి దిగ్గజాలు ప్రపంచ వ్యాప్తంగా పాల ఉత్పత్తులపై జీరో సెస్ ప్రతిపాదన. భారతీయ పెద్ద వ్యాపారులు అటువంటి వెసులుబాటు కోసం ఎదురు చూస్తుండగా, రైతులు దేశ వ్యాప్తంగా వ్యతిరేక ఆందోళనలు చేశారు. పలు కారణాల వలన చివరికి ఆర్‌సిఇపి నుంచి భారత్ ఉపసంహరణ జరిగింది. ఆర్‌సిఇపి ఎదురుదెబ్బ ఉన్నప్పటికీ, దోపిడీ చేయడం కోసం పాడి రంగంపై కార్పొరేట్లు ఆసక్తి పెంచుకున్నారు. ఫిక్కీ 2020లో 'భారతదేశంలో పాల రంగం అభివృద్ధి' పేరిట స్ట్రేటజీ పేపర్ వెల్లడించింది. ప్రైవేటు పెట్టుబడిని తప్పక అనుమతించాలని, మధ్యవర్తిత్వం, నియంత్రిత వ్యవస్థలతో సులభతరం చేయాలని సూచించింది. ఎగుమతి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొంది. మరో సంస్థ సిఐఐ 2022లో పాల వ్యాపారానికి అదనపు ప్రేరణ ఇవ్వడానికి ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం పెంచాలని తెలిపింది. రైతులకు సబ్సిడీలు, సంస్థాగత పరపతి కోసం కార్పొరేట్ రంగం ఎక్కువగా పాల్గొనాలని, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన ప్రాసెసింగ్, మార్కెటింగ్, రైతులతో టై-అప్ పెరగాలని పేర్కొంది.

### కేంద్ర నియంత్రణలోకి

2021 వరకు సహకార విభాగం వ్యవసాయ మంత్రిత్వశాఖలో ఒక చిన్న విభాగం. అకస్మాత్తుగా మోడీ ప్రభుత్వం సహకార విభాగాన్ని కేబినెట్ మంత్రి బాధ్యతలతో స్వతంత్ర మంత్రిత్వశాఖ స్థాయికి పెంచింది. కేబినెట్‌లో రెండవ స్థాయిలో ఉన్న అమిత్‌షా ఆ విభాగానికి మంత్రి కావడం గమనార్హం. సహకార మంత్రిత్వశాఖ ఏర్పడిన రెండు వారాల వ్యవధిలో భారత పాల రంగంలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఒక ప్రైవేటు ఇన్వెస్టుమెంట్ యాక్సిలరేటర్‌ను నెలకొల్పుతున్నట్లు మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఇది పెట్టుబడిదారులతో పని చేయడానికి ఏర్పాటు చేసిన నిర్వహణ బృందమని పేర్కొంది. కేంద్రం నియంత్రణ కిందికి సహకార వ్యవస్థను తీసుకొచ్చే ప్రక్రియ మొదలు పెట్టింది. పెట్టుబడిదారులకు వ్యాపార సౌలభ్యం కలిగించేందుకు, సరఫరా గొలుసులో కార్పొరేట్ల ప్రవేశానికి ఇది పనికొస్తుంది. కొత్త మంత్రి అమిత్‌షా, బహుళ రాష్ట్ర సహకార సంఘాల (ఎంఎస్‌సిఎస్) బిల్లును ప్రవేశపెట్టారు. సొసైటీలో ముగ్గురు పాలనాధికారుల నియామకం, ఎన్నికల నిర్వహణ, ఆడిటింగ్‌కు కేంద్రానికి అధికారం ఇస్తుంది. ఎంఎస్‌సిఎస్ రాష్ట్రాల హక్కులను కాలరాస్తుంది. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడానికి కొద్ది నెలల ముందు, సిక్కింలో అమిత్‌షా మాట్లాడుతూ మల్టీ స్టేట్ మిల్క్ కోఆపరేటివ్ అన్నారు. ఐదు పాల సహకార సంస్థలతో ఏర్పడింది. అందువల్ల నందిని, అమూల్ విలీనం, షా చెప్పినట్లు దేశంలో రెండు పెద్ద కోఆపరేటివ్స్ మధ్య పరస్పర సహకారం కోసం కాదు. ప్రైవేటు పెట్టుబడి ప్రవేశంతో కేంద్ర పాలనలో మల్టీ స్టేట్ సొసైటీగా మార్చడం. అందుకే కర్ణాటక బిజెపి నేతలు హెూం మంత్రి ప్రకటనను తిమ్మినిబమ్మిని చేసే ప్రయత్నం చేస్తున్నా ప్రజలు నమ్మడంలేదు. పాల సహకార రంగాన్ని కార్పొరేటీకరించడం ద్వారా ప్రపంచ పాల మార్కెట్‌లో చేరేందుకు మూడు ఎగుమతి ఆధారిత మల్టీ స్టేట్ మిల్క్ సొసైటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఎగుమతులను ప్రోత్సహించేందుకు పని చేస్తాయని ఈ ఏడాది జనవరి 11న ప్రధాని ప్రకటించారు. అమూల్‌ను పాల ఎగుమతికి ప్రమోటర్‌గా జనవరి 23న నియమించారు. ప్రపంచ పాల ఎగుమతుల్లో 33 శాతం వాటా సాధించడం, ప్రాసెసింగ్, ఎగుమతి వాణిజ్యంలో పెట్టుబడులు ఆకర్షించడం లక్ష్యమని చెప్పారు.

### రెండు లక్షల సంఘాల నిర్మాణం

ఈ ఏడాది మార్చి 10న జరిగిన గుజరాత్‌లోని ఇండియన్ డెయిరీ అసోసియేషన్ వార్షిక సమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రెండు లక్షల పంచాయతీలలో స్వతంత్ర పాల సొసైటీలను ఏర్పాటు చేస్తామని, ఇవి అమూల్ నేతృత్వంలోని ఎగుమతి ఆధారిత సొసైటీతో ముడిపడి ఉంటాయన్నారు. ప్రస్తుత సహకార వ్యవస్థ ఎగుమతి మార్కెటింగ్‌కు వడ్డించే అమూల్ సామ్రాజ్యంలో భాగమని స్పష్టం చేశారు. ఈ వ్యూహాన్ని కొనసాగిస్తూ అమూల్ మేనేజింగ్ డైరెక్టర్ మెహతా ఏప్రిల్ 5న అమూల్ తాజా పాలు, పెరుగు అమ్మకాలు బెంగళూరులో ప్రారంభమవుతాయని ప్రకటించారు. ఏప్రిల్ 9న ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆరు మాసాల్లోనే బెంగళూరులో ఆధునిక వాణిజ్యంతో అమూల్ ప్రవేశం జరుగుతుందని స్పష్టం చేశారు. స్వతంత్ర పాల సంఘాల ఏర్పాటు ద్వారా అమూల్ పాలను సేకరించి నందినికి సమాంతరంగా వ్యాపారం చేస్తుందన్నమాట. ఇది కచ్చితంగా నందిని మనుగడకు హానికరం. దాని సరఫరా గొలుసును దెబ్బతీయడంతోపాటు, కార్యకలాపాలను ఆక్రమించు కుంటుంది. ఈ క్రమం కర్ణాటక రైతుల భయం నిజమని తేలుస్తుంది. ఇది కేవలం అమూల్-నందినికే పరిమితం కాదు. పాల సహకార సంస్థలను కార్పొరేట్లు స్వాధీనం చేసుకునే కేంద్రీకరణ. మొదట్లో పాల ఉత్పత్తిదారులకు ఎక్కువ ఆదాయం లభించినా భవిష్యత్తులో మొత్తం పాల ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ రక్షణ ఉండదు. స్వేచ్ఛా మార్కెట్‌లో ప్రపంచ పాల ఆర్థిక వ్యవస్థకు లోబడి ఉంటుంది. ఇప్పటికే వ్యవసాయ సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న గ్రామీణ భారతాన్ని మరింత అతలాకుతలం చేస్తుంది. పాల రంగం పల్లె కుటుంబాలను కొంత వరకు నిలబెట్టగా కార్పొరేటీకరణ ఆ ఆసరానూ తొలగిస్తుంది. ఇది కర్ణాటకలోని 25 లక్షల మంది రైతులనే కాకుండా గుజరాత్‌లో పాల ఉత్పత్తిదారులతో సహా దేశంలో గల పది కోట్ల మంది రైతులను దెబ్బతీస్తుంది. రైతుల ఉమ్మడి ప్రయోజనాల కోసం పని చేసే నిజమైన సహకార విధానమే నందినికి, అమూల్‌కు, యావత్ దేశానికి రక్ష.

## మానవతాలోకం



రాశులై పోగుపడే ద్వేషాన్ని చూసి
నదులై పారే విరోధ భావాల్ని చూసి
ఏమిటీ లోకమంటూ
శోకించినాను
గమనమెటులనోననిజి
మధనపడ్డానుజి
పరికించి చూడగా అర్థమైంది
సమాజమే ఓ మానవతా కడలియని
కలత చెందుట వ్యర్థమని
కాలుష్యపు కాలువలెన్ని కలిసినా
కలుషితం చేయడం అసాధ్యమని.
ఉత్సాహినై ఎగసి
స్వచ్ఛమైన మంచు బిందువుల్ని తెచ్చి
నా వంతుగా చేర్చినాను
కడలి నవ్వింది కల్మషం లేకుండా
అలలు అలలుగా ...

**- డా. డి.వి.జి.శంకర రావు,**
**మాజీ ఎంపీ,**

## జగనన్నే మా భవిష్యత్తు.. విజయవంతం



నరసాపురం, ఏప్రిల్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో పులివెందుల తర్వాత నరసాపురం నియోజకవర్గలోనే అభివృద్ధి పనులకు అత్యధిక నిధులు ఖర్చు పెట్టడం జరిగిందని నియోజకవర్గ పరిశీలకుడు గంటా ప్రసాద్ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ముగింపు సందర్భంగా స్థానిక వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంటా ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రజలు స్వాగతించారని స్టిక్కర్లను తమ తలుపుకు అతికించమని ప్రజలు కోరటం జరిగిందని అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో 68 వేల కుటుంబాలను కలవడం జరిగిందని, 56 వేల మిస్డ్ కాల్స్ ద్వారా ప్రజలు తమ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం అవినీతి రహిత, మధ్యవర్తులులేని సంక్షేమ, అభివృద్ధి పభుత్వమని ముఖ్యమంత్రి జగన్ తెచ్చిన సంస్కరణల ఫలితమే అని ప్రజలు నమ్ముతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు భూసారపు జయప్రకాష్, మునిసిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ జయరాజు, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని బుజ్జి, కౌన్సిలర్ గోరు సత్తిబాబు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రీ సర్వే పై వీఆర్ఏలకు అవగాహన కార్యక్రమం



పొన్నూరు ఏప్రిల్29( ప్రజాపాలన ప్రతినిధి) :పొన్నూరు మండలంలో రెండో విడత సమగ్ర భూముల రీ సర్వే ప్రారంభిస్తున్నట్లు తాసిల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ అన్నారు. శనివారం కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల వీఆర్ఏ లకు సమగ్ర భూముల రీ సర్వే పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటివరకు రైతులు భూమిని ఆన్లైన్ నమోదు చేయించకపోతే వీఆర్వోల లాగిన్ ద్వారా నమోదు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వీఆర్ఏలకు సూచించారు. సమగ్ర భూముల రీ సర్వే పై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రీ సర్వే చేసే ముందుగా రైతులకు భూమి వివాదాలు, కోర్టులు లిటికేషన్లు తదితర సమస్యలు ఉంటే విఆర్ఓ ల దృష్టికి తేవాలని ఆయన సూచించారు. సర్వే ముందుగానే భూమి కలిగిన రైతుల నుంచి సంబంధిత దరఖాస్తులను తీసుకొని సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే సమగ్ర భూముల రీసర్వ ను వీఆర్ఏలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్లు ఫణికుమార్, వాసు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## చలన చిత్ర నటుడు రజనీకాంత్ చేసిన కొన్ని వ్యాఖ్యలు అజ్ఞానానికి నిదర్శనం: కొమ్మినేని శ్రీనివాసరావు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : చలన చిత్ర నటుడు రజనీకాంత్ తాము వచ్చిన పనికే పరిమితమై మాట్లాడి ఉంటే బాగుండని ఇతర అంశాల పై మాట్లాడి ఆయన అజ్ఞానాన్ని ప్రదర్శించారని సి. ఆర్. మీడియా అకాడెమి చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ లోశుక్రవారం ఒక సమావేశంలో పాల్గొన్న ప్రముఖ చలన చిత్ర నటుడు శ్రీ రజనీకాంత్ చేసిన కొన్ని వ్యాఖ్యలకు సమాధానంగా ఆయన పై విధంగా స్పందించారు. ఐటీ రంగం తొలుత అప్పటి కర్ణాటక ముఖ్య మంత్రి శ్రీ ఎస్. ఎం. కృష్ణ ఆధ్వరం లో బెంగళూరు నగరం లో విస్తరించిందని, అనంతరం చెన్నై లో ఆ రంగం ఊపందుకుందని ఆయన పేర్కొన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే నటుడు రజనీకాంత్ అజ్ఞానం తో మాట్లాడి ప్రజాగ్రహానికి గురయ్యారన్నారు. ఒకవేళ చంద్ర బాబు తో ఏదైనా ప్రత్యేక అవగాహన తో వున్నారేమో అనిపిస్తూందని ఆయన ఎద్దేవా చేశారు. తమిళనాడు ప్రజలకు ఇటువంటి బెడద తప్పినందుకు సంతోషంగా వుండి వుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# ప్రజల మద్దతే మా బలం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఏప్రిల్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : చంద్రబాబునాయుడు కేరాఫ్ అబద్దాలు, అవినీతి, వెన్నుపోటని, చంద్రబాబు కుయుక్తులను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జివిఆర్ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగనన్న నినాదం మారుమ్రోగుతుందని నియోజకవర్గంలో 88,618 గృహాలను సందర్శించగా 71,411 మిస్సెడ్ కాల్స్ వచ్చాయని అన్నారు. మెగా సర్వే ఫలితాలు ప్రకటించడానికి గర్వపడుతున్నానని, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా నిర్వహించారన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ప్రజల మద్దతే మా బలమని అన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చెయ్యాలని, అబద్ధాలతో అధికారంలోకి రావాలని చూస్తున్న చంద్రబాబు కుయుక్తులను గమనించిన ప్రజలు ఆయనను నమ్మడం లేదని బైబై బాబు అంటున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు కూడా లోలోపల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలను సమర్ధిస్తున్నారని, ప్రతిపక్ష నాయకులు నోటి వెంట జగన్ అనుకూల మాటలు యాదృచ్ఛికం కాదు భగవత్ సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, ఎఎంసి మాజీ చైర్మన్లు తిరుమాని ఏడుకొండలు, ఏఎస్ రాజు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, వైసిపి మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, సోమేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ కోడె విజయలక్ష్మి యుగంధర్, మావుళ్ళమ్మ ఆలయ ఛైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, జెసిఎస్ కన్వీనర్లు గాదిరాజు తాతారాజు, నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, మానుకొండ ప్రదీప్, తిరుమాని గంగాభవానీ, కోమటి రాంబాబు, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, చిగురుపాటి సందీప్, కొల్లి ప్రసాద్, బాలజ్యోతి మూర్తి, గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, ముల్లి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మంచి కంటి ఆరోగ్యానికై సూచనలు ఇస్తున్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నిపుణులు



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : వేసవికాలం సమీపిస్తూంటే, ఎక్కువగా నీరు తాగడానికి మరియు హైడ్రేటెడ్ గా ఉండటానికి ప్రాధాన్యతనిస్తూ, మన ఆరోగ్యం, చర్మం మరియు జుట్టు వేసవికాలంలో మన కళ్లకు దృష్టికి శాశ్వత హానిని నివారించడానికి, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నిపుణులు మంచి కంటి ఆరోగ్యానికై ముఖ్యమైన సూచనలను ఇస్తున్నారు. వేసవికాలంలో దుమ్ము పురుగులు (చిన్న కీటకాలు) సంఖ్యాపరంగా వృద్ధిచెందుతాయి, మరియు వాటి అవశేషాలు గాలిలో వ్యాపించి కళ్ళలో ఎలర్జీ ప్రతిస్పందనను కలిగిస్తాయి. విజయవాడలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలోని డా అమన్ జోత్ కౌర్ సలహా: "వేసవికాలంలో కండ్లకలక (ఎర్ర గులాబి కన్ను), కంటి ఎలర్జీలు, పొడి కళ్ళు మరియు ఇతర కంటి ఇన్ఫెక్షన్లు మరియు ఎరుపుదనం కేసులలో పెరుగుదల చూస్తాము. వేసవిలో అల్ట్రావయలెట్ కిరణాలకు అతిగా బహిర్గతమవడం అనేకవిధాలుగా కళ్ళకు హాని కలిగించవచ్చు. అందువలన, వేసవికాలంలో సముచిత జాగ్రత్తలు తీసుకోవడం కంటి సమస్యలను నివారించడంలో మీకు సహాయపడవచ్చు. మీకు కళ్ళు ఎర్రబడినా లేదా దురద పెట్టినా మందు షాపునుంచి తెచ్చుకున్న మందులు వేసుకోకండి. వెంటనే కంటి వైద్యుడిని సంప్రదించండి." వ్యక్తి ఒకవేళ కంటి ఎలర్జీకి గురయ్యే అవకాశం ఉంటే, కంటి వైద్యుడిని సంప్రదించాలి మరియు వేసవికాలపు అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయకారిగా ముందునుంచే మందులు తీసుకోవడం మొదలుపెట్టాలన్నారు.

## సమస్యల వలయంలో తాళ్లపాలెం గ్రామం



పొన్నూరు ఏప్రిల్ 29(ప్రజా పాలన ప్రతినిధి) :గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామం సమస్యల వలయంలో కుట్టుమిట్టాడుతుంది . గ్రామంలో మురుగునీరు పారుదల లేక ఎక్కడ మురుగు అక్కడే నిలిచిపోయి దుర్వాసన వెదజల్లీ దోమలకు ఆవాసాలుగా మారింది. కొద్దిపాటి వర్షానికి మురుగు కాలవల్లో నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు అసౌకర్యానికి గురవుతున్నారు. గ్రామం ప్రధాన రహదారి తుంగభద్ర వంతెన పక్కన దశాబ్దాలుగా నిర్మించిన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ప్రమాద భరితంగా మారింది. చిన్నపాటి వర్షం గాలులకే ట్రాన్స్ఫార్మర్ నుంచి పెద్ద పెద్ద మంటలు ఎగిసిపడటంతో ప్రజలు భయాందోళన చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ రోడ్డు ప్రక్కనే రెండు అడుగుల ఎత్తులో ఉండి విద్యుత్ తీగలు చేతికందే దగ్గర్లోనే ఉ ండటంతో మూగజీవాలకు ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె నిర్మించాల్సిన అధికారులు నిర్మించకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన సమస్యలైన మురుగునీరు ట్రాన్స్ఫార్మర్ సమస్యలను గ్రామ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## వాడవాడలా బిజెపి పోలింగ్ బూతు కమిటీలు ఏర్పాటు



శ్రీకాళహస్తి -ప్రజపాలన ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని పోలింగ్ బూతు నెం. 27-అక్కుర్తి, 33-ముచ్చివోలు, 23-వేలవేడు, 24-గంగలపూడి, 20-బ్రాహ్మణపల్లి, 07-వాంపల్లి, 06-పోలి, 14-కలవగుంట, 13-రాజుగుంటల పోలింగ్ బూతులకు బీజేపీ కమిటీల ఏర్పాటు కార్యక్రమాన్ని రాష్ట్ర బీజేపీ మీడియా ప్రతినిధి, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు కునాటి నాగరాజు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రూరల్ మండలంలో పోలింగ్ బూత్ కమిటిలు ఏర్పాట్లుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మండల నేతలతో మాట్లాడుతూ దేశ భద్రత కోసం, దేశ శ్రేయస్సు కోసం, దేశ అభివృద్ధి కోసం మరొక్కసారి మోడీ జీ సర్కారు అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. అందుకు బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్న తరుణంలో పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాట్లు చేసుకొని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు కేంద్ర సంక్షేమ పథకాలు గురించిన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా వాల్ రైటింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కునాటి నాగరాజు, విస్తారక్ సుందర్ రాజు, పార్టీ సీనియర్ నేత పేరుబోయినా ధర్మయ్య యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పాల కుమార్ నాయుడు, నియోజకవర్గ యువమోర్చా కన్వీనర్ బొక్కిసం యుగంధర్, మండల ఉపాధ్యక్షులు ఇనగంటి రాఘవులు నాయుడు, రాఘవరాజు సుబ్రమణ్యం రాజు, యువమోర్చా మండల అధ్యక్షులు వంటరి వెంకటేష్, నూతనంగా ఎన్నుకొన్న బూత్ నెం. 20 - బ్రాహ్మణపల్లి పోలింగ్ బూతు కమిటీ అధ్యక్షులుగా వేముల తిరుపాల్ నాయుడు, గద్దె శివ, దాసరి వజ్రమ్మ, సుబ్బమ్మ, గద్దె సావిత్రమ్మ, వడ్డీ సుబ్బమ్మ, బోనాసి విజయమ్మ, ఎల్. పొలమ్మ, జి. నాగరాజు, వి. సుమతి, సుబ్రమణ్యం, వి. పెంచలయ్య, జి. సరసమ్మ, జి. వెంకటరమణ, జి. లక్ష్మీ, జి. సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి చిరు సన్మానం



గోకవరం ప్రజా పాలన ఏప్రిల్ 29:గోకవరం మండలం విర్లంకపల్లి గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో విద్యార్థులు ముందంజ వేశారు వీరిలో ఎస్ .బేబీ రాణి అనే విద్యార్థిని 1000 మార్కులు గాను 908 మార్కులు సాధించి అందరి మన్ననలు పొందింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే .మంజుల వేణి రాణి విద్యార్థిని అభినందిస్తూ పుష్పగుచ్ఛము ఇచ్చి శాలువాను కప్పి సన్మానించి నగదు బహుమతును బేబీ రాణి కి అందించారు. పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయులు అందరూ విద్యార్థిని బేబీ రాణి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని దీవించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ స్వీకరిస్తున్న ముసునూరు జెడ్పీటీసి డాక్టర్ వరికూటి ప్రతాప్



నూజివీడు, ఏప్రిల్ 29, ప్రజాపాలన ప్రతినిధి: విద్యా, సామాజిక సేవా రంగాల్లో చేస్తున్న కార్యక్రమాలకు గాను డాక్టరేట్ అందించారని నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరు మండల జెడ్పీటీసి వరికూటి ప్రతాప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్ళుగా విద్యా, సామాజిక సేవా రంగాల్లో చేస్తున్న కార్యక్రమాలను గుర్తించిన ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ నిర్వహించిన స్నాతకోత్సవంలో ఆయనకు డాక్టరేట్ ను ప్రదానం చేసినట్లు తెలిపారు. నూజివీడు నియోజకవర్గం, ముసునూరు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు ఆయనను అభినందిస్తున్నారు.

## దిశలో సమావేశంలో మండల సమస్యల పై వినతి పత్రం అందజేత: ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు



గోకవరం.ప్రజాపాలన ఏప్రిల్ 29: గోకవరం మండలంలో నెలకొన్న పలు సమస్యలపై ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కాకినాడ దిశ సమావేశంలో తన గళం వినిపించారు. శుక్రవారం కాకినాడలో కలెక్టర్ కృత్తికాశుక్ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గోకవరం నుంచి రంపయర్రంపాలెం వెళ్లే రహదారి పూర్తిగా ఛిద్రమై రాళ్లు పైకి తెలి అధ్వానంగా మారినా ఈ మార్గం నిత్యం ఐదు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, రహదారి ఛిద్రం కావడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఈ రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా రైతుల సమస్యలపై ప్రస్తావిత్తూ ఎమ్టియు 1156 రకం ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు క్వింటాళ్‌కి ఎనిమిది కేజీల నుంచి 20 కేజీల వరకు రైతుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, దీనివలన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందిస్తూ ఎమ్టియు 1156 రకం ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధరకే కొనుగోలు చేయాలని, లేకపోతే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గోకవరంలో ఇళ్ల స్థలాలు రాని 800 మంది లబ్ధిదారులకు తంటికొండకు వెళ్లే మార్గంలో స్థలాలు మంజూరు చేయాలని విజప్తి చేశారు. ఈ సమస్యలపై కలెక్టర్‌కు, ఎంపీ వంగా గీతకు వినతి పత్రం అందజేశారు.

## ఏర్పేడు మండల అముడూరు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం



ఏర్పేడు ప్రజాపాలన ప్రతినిధి. ఏర్పేడు మండల అముడూరు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం. పి వాసుదేవులు ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన స్కూలు పిల్లలందరూ ఆట పాటలతో స్కూలు వాతావరణం అంగరంగ వైభవంగా కొనసాగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా, భావిభారత పౌరులుగా ,అందరి గౌరవాన్ని పొందాలని ఆయన ప్రసంగంలో విద్యార్థులకు తెలియజేశారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఆటపాటలతో, తెలియని సబ్జెక్టును క్షుణ్ణంగా సెలవుల్లో నేర్చుకుని, మరియుతల్లిదండ్రులకు ఇంటిదగ్గర సహాయ సహకారాలు అందించాలని, యొక్క వారి యొక్క కష్టసుఖాలు తెలుసుకొని బాగా చదవగలరని వారోత్సవాల్లో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మునిరాజా , అలేఖ్య, పాఠశాల చైర్మన్, గ్రామ ప్రజలందరూ పాల్గొని వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు.

## వై.ఎన్ కళాశాలలో శ్రీశ్రీ పై అతిథి ఉపన్యాసం



నరసాపురం, ఏప్రిల్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక వై యన్ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో శనివారం తెలుగు – వెలుగు కార్యక్రమంలో భాగంగా మహాకవి శ్రీ శ్రీ జయంతిని పురస్కరించుకొని కళాశాలలోని ఇ ౨ క్లాసు రూములో అభ్యుదయ యుగకర్త శ్రీశ్రీ అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.పి.వి అప్పారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తణుకు యస్.కె.యస్.డి. మహిళా కళాశాల తెలుగు శాఖాధ్యక్షుడు పెదప్రోలు శివప్రసాద్ పాల్గొని అతిథి ఉపన్యాసం చేశారు. కమ్యూనిస్టు భావజాలంతో ప్రభావితుడైన శ్రీశ్రీ అభ్యుదయ శంఖారావాన్ని పూరించి సాంప్రదాయ కవిత్వానికి భిన్నంగా సామాన్యుని మాన్యునిగా చేయాలనే తపనతో మహాప్రస్థానాన్ని సాగించారని తెలుగువీర లేవరా అనే గేయానికి సినీగేయ సాహిత్యములో మొదటి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి శ్రీశ్రీ సాహిత్యాన్ని అధ్యయనము చేయడం ద్వారా అభ్యుదయ భావాలను అలవరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి సుబ్బారావు, తెలుగు శాఖాధ్యక్షుడు వై వేంకటేశ్వర రావు, యస్. యాకోబు, చామర్తి సాయికృష్ణ, సంస్కృత శాఖాధ్యక్షురాలు డాక్టర్. కె.వి.ఆర్.బి వరలక్ష్మి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు ఆర్ వెంకట లక్ష్మీదేవి, భూగోళ శాస్త్ర అధ్యాపకులు బి.ఎన్.ఎస్.వి. ప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో చైతన్య కాలేజ్ ప్రభంజనం



నందిగామ ఏప్రిల్ 29 ప్రజా పాలన ప్రతినిధి: 2023వ సంవత్సర ఆలిండియా లెవల్లో జరిగిన జేఈఈ మె యిన్స్ ఫలితాలలో చైతన్య కాలేజ్ ప్రభంజనాన్ని నూ తన వరవడిని సృష్టించింది ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అనుకున్న దానికంటే ఎక్కువ ర్యాంకులు సాధించిపెట్టి కళాశాల కీర్తిని నలుదిశలా వ్యాప్తి చేశారు. ర్యాంకులు సాధించిన వారిలో ఈ స హర్ష చంద్ర – 99.56ఏ భవ్యశ్రీ –99.47 ఎన్ ప్రవీణ్. 99.09 పి సంపత్ 99.08 కే భార్గవ –99.00శాతంసాధించారు 98 శాతం సాధించిన విద్యార్థులు 10 మం ది 90 కి పైన 38 విద్యార్థులు ఉన్నారు ఫలితాలలో 1. సహర్ష చంద్ర ఇండియా లెవల్96వ ర్యాంక్ 2 వెంక టేశ్వర రావు – 758వ ర్యాంక్3.ఏభవ్య శ్రీ 1290వ ర్యాంక్4.ఎన్ ప్రవీణ్ – 1480వ ర్యాంక్5. పి సంపత్ – 1488వ ర్యాంక్ లు సాధించారు. మొత్తం 10000ల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు –2520000 ల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 41ఇంత టి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థిని విద్యార్థుల కు ప్రిన్సిపాల్ అమరనేని రమేష్ బాబు, అమరనేని కార్తీక్, అమరనేని శాంతి ప్రత్యుష అభినందించారు.

## కంప్యూటరు శిక్షణ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు..: ప్రధాన ఉపాధ్యాయులు రెడ్డయ్య



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి ప్రతినిధి: ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం కందాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కంప్యూటర్ శిక్షణా కార్యక్రమము పూర్తి చేసుకొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధాన ఉపాధ్యాయులు రెడ్డయ్య మాట్లాడుతూ ప్రగతి సంస్థ వారు భవిష్యత్తు అవసరాలు దృష్టిలో ఉంచుకొని దూర దృష్టితో సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేశారని, ఇందులోని పరికరాలన్నియు విద్యార్థులకు చాలా భాగా ఉపయోగపడుతుంది అని తెలిపారు. దీనితో పాటుగా 90 మంది విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటరు నందు 45 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగినది తెలిపారు. ఇటువంటి ఆధునిక ల్యాబ్ ను ఏర్పాటు చేసిన ప్రగతి వారికి మరియు సహాయ సహకారాలను అందించిన క్రై మరియు సన్ టీవి నెట్వర్క్ వారికి పాఠశాల తరపున దన్యవాదాలు తెలిపారు. ప్రగతి మండల కోఆర్డినేటర్ సుభాష్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో చదువుచున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులలో సైన్స్ మరియు గణితం పట్ల ఉన్నటువంటి భయాలను తొలగించడానికి మరియు ప్రయోగాత్మకంగా చెప్పడానికి సైన్స్ స్టెమ్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడుతాయని దీని ద్వారా విద్యార్థులలోని భయాలు తొలగి వారు సక్రమంగా పాఠశాలకు రావడం జరుగుతుంది అని తెలిపారు. కంప్యూటరు శిక్షణ పొందిన విద్యార్థులును ఈ సందర్భంగా అభినందించి వారికి సర్టిఫికేట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, చంద్ర, కృష్ణదేవరాయ , ప్రగతి సిబ్బంది బాలాజి, వెంకటేష్, రాజేశ్వరి, కోటేశ్వరి పాల్గొన్నారు.

## అమాయక ప్రజలను ఎరగా చేసుకొని సొమ్ము చేసుకోవాలని చూస్తే సహించేది లేదు: పి. పరమేశ్వర రెడ్డి



శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్: ఐ.పి.ఎల్. 20 క్రికెట్ మ్యాచ్లను(సెమీ ఫైనల్, ఫైనల్స్) ఆసరాగా తీసుకొని, అమాయక ప్రజలను, యువకులను టార్గెట్ గా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని తిరుపతి నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి నిఘా పెంచడం జరిగిందనీ జిల్లా ఎస్పీ శ్రీ పి పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.,గారు హెచ్చరించారు. అమాయకుల అలవాట్లను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా ఉపేక్షించబోమనీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాక కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరం మేరకు సస్పెక్ట్ సీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఒకటి గమనించాలి ఊరికే వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని యువత గుర్తు ఎరగాలని, అనవసర ఆర్భాటాలకు పోయి తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేయవద్దు. యువత అనవసరంగా కేసుల్లో ఇరుక్కొని జీవితాలను దుర్భరం చేసుకోవద్దని, యువత తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా బ్రతకాలే గానీ బెట్టింగ్ రాయుళ్ళ వల నుండి బయటపడండని విజ్ఞప్తి చేసారు. అలాగే క్రికెట్ బెట్టింగ్ నిర్వహించాలని చూస్తే ఎంతటి వారినైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా జిల్లా ఎస్పి శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., గారు హెచ్చరించారు.

## సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 29 ప్రజా పాలన ప్రతినిధి మాన మ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పూర్తి అయిన సంద ర్భంగా పట్టణ పరిధిలో మార్కెట్ యార్డ్ లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో భాగం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సచివాల య వ్యవస్థ వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుం దని పరిపాలన వికేంద్రీకరణ సాధ్యపడుతుందని సమస్యల కోసం అధికారుల చుట్టూ తిరగవలసిన అ వసరం లేదని సచివాలయ సిబ్బంది వాలంటీర్ వ్యవ స్థ మీ ఇంటి ముందుకే వచ్చి ప్రజల సమస్యలను తె లుసుకొని పరిష్కరించే విధంగా పనిచేస్తున్నాయని కితాబిచ్చారు గతంలో ఎలాంటి వ్యవస్థ లేదని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఒక మాటలు మాట్లాడితే ఆయన కుమా రు డు లోకేష్ మరొక మాట ప్రజలకు చెబుతున్నారని ఎ ద్దేవా చేశారు ఇద్దరు మధ్య మాటల్లో సరైన పొంతన లేదని వీరు ఇంకా ప్రజలకు ఎలాంటి మంచి ఆయన దుయబట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## మోడీ బిజెపి ప్రభుత్వం దేశానికి ప్రమాదకరం: సీపీఎం



వత్సవాయి ఏప్రిల్ 29 ప్రజా పాలన ప్రతినిధి సిపిఎం ప్రచార భేరీ లో భాగంగా వత్సవాయి మండల కేం ద్రంలో ఉపాధి హామీ వ్యవసాయ కూలీలతో సిపిఎం మండల కమిటీ సభ్యులు బి రాము ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పాలకుల అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రాజ్యాంగాన్ని తూట్లు పొడు స్తూ ఉన్నారని మతవిద్వేషాలను రెచ్చగొడుతూ వారి పబ్బం గడుపుకుంటున్నారని ప్రభుత్వ రంగ సంస్థలై న ప్రజా ఆస్తులను తమ మిత్రులైన ఆదాని అంబానీ, ఇతర కార్పొరేట్లకు అప్పనంగా దోచిపెడుతున్నారని కరోనా కష్టకాలంలో పేద ప్రజలకు ఉపయోగపడిన ఉ పాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం దుర్మార్గమ ని,ఇప్పటికైనా నిధులు పెంచాలని గ్యాస్ ధరలు, పెట్రో ల్, డీజిల్ నిత్యాసర సరుకుల ధరలు విపరీతంగా పెం చి ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ ఉన్నార ని వీటిల్ని ఆపాలంటే మోదీ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించటం ఒకటే మార్గం అని రాష్ట్రంలో విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే స్టేషన్ లను అమ్ముతున్న అధికార పార్టీ వైసీపీ ప్రతిపక్షం టిడిపి జనసేన పవన్ కళ్యాణ్ ప్రశ్నిం చడం కరువైపోయిందని వీరు ప్రజల పక్షమ మోడీ ప క్షమా అనేది ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో వై.వెంకట రత్నం, వ్యవసాయ కూలీలు అప్పారావు, లక్ష్మణ్, తు లసమ్మ, పాపారావు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమలకు సంబందించిన 16 క్లైములకు రూ.93.88 లక్షలు ఆమోదం: కలెక్టర్



శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్ :తిరుపతి, ఏప్రిల్ 29: పి.ఎం.ఈ.జి.పి రుణాలను సకాలంలో గ్రౌన్డింగ్ చేయాలని, పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి). సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి.) సమీక్షిస్తూ పెండింగ్ దరఖాస్తుల గ్రౌన్డింగ్, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని మరియు ఎల్.డి.ఎం. వాటికి అనుబంధ బ్యాంకులు లోన్లు ఇచ్చేలా సత్వరమే గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2023 లో 36 పరిశ్రమలకు గాను 20 అనుమతులు ఇచ్చామని మరో 16 పరిశీలనలో ఉన్నాయని అన్నారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 16 పరిశ్రమలకు పెట్టుబడి సబ్సిడీ ప్రోత్సాహకాలు రూ. 93.88 లక్షలు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ఏర్పేడు మండలం మధవమాల కింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డి పాలెం, రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్ మరియు డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించారు. తిరుపతి జిల్లా నుండి పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతులు ఫిబ్రవరి 2023 నాటికి దాదాపుగా రూ. 15225 కోట్లుగా ఉందని వివరించారు. జిల్లాలో పరిశ్రమలు భద్రత ప్రమాణాలు అమలు చేయాలని, ప్రమాదాల నివారణకు తరచూ సంబందిత అధికారులు సేఫ్టీ మెజర్మెంట్ పై అవగాహన కల్పించి తప్పని సరిగా అమలు చేసేలా చూడాలని ఆదేశించారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. తిరుపతి ఏ పి ఐ ఐ సి కి సంబంధించి 1 పరిశ్రమ స్థాపనకు గల కాలపరిమితిని పొడిగించడం జరిగింది. సులభతర వాణిజ్య విధానం కింద సింగల్ డెస్క్ పోర్టల్ నందు జనవరి 1,2022 నుండి అక్టోబర్31, 2022 వరకు వివిధ శాఖల నుండి పొందిన సేవల మీద దరఖాస్తు దారులను సర్వే చేయడం జరుగుచున్నందున వివిధ శాఖల అధికారులను ఫీడ్బ్యాక్ సర్వే చేయవలసిందిగా ఆదేశించారు. ఈ ఏడాది కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నందు మన రాష్ట్రము మొదటి ర్యాంకును పొందేందుకు తిరుపతి జిల్లాలోని అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని వివిధ శాఖల నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి చంద్రశేఖర్, లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామ కృష్ణ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ నరేంద్ర, పీడీ, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ మోహన్ రెడ్డి అంటే నమ్మకం, భరోసా

### ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు 29 ఏప్రిల్ ప్రజా పాలన ప్రతినిధి: మండ లపరిధిలోని కొడవటికల్లు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనస భ్యు లు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇం టికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పనితీ రును వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అంటే నమ్మకానికి నిలువెత్తు అర్థమని, ఎన్నికల హా మీల్లో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలహృదయాల్లో నమ్మకం సాధించారని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమ లు చేయకుండా ప్రజలను మాయ చేస్తూ అవినీతి ప రిపాలన చేశారని, చంద్రబాబు నాయుడు అంటే వె న్నుపోటుదారుడు, మోసగాడు, నయవంచకుడు, దోపిడిదారుడిగా ప్రజలు గుర్తించి చిత్తుచిత్తుగా ఓడించి 23 సీట్లకు పరిమితం చేశారని గుర్తు చేశారు. ఏ ప్రభు త్వంలో మోసం జరిగిందోఏ ప్రభుత్వంలో మంచి జరి గిందో ప్రజలే నిర్ణయించాలని కోరారుప్రజలకు మం చి చేయాలని తపనతో పని చేస్తున్న ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించా లని కోరారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చావాల రవిబాబు, మండల పార్టీ కన్వీనర్ కందుల నాగేశ్వర రావు, నాయకులు కందుల బుచ్చి రామయ్య, జంపా ని నాగేశ్వరరావు, వేగినేడి సుబ్బారావు, శ్రీనివాసరా వు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ వాలంటీర్లు ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్



శ్రీకాళహస్తి. ప్రజాపాలన ప్రతినిధి: లిశ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము అనుబంధ దేవాలయమైన ఊరుందూరు గ్రామంలో వెలిసి శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పనులనులి లిదేవస్థానం అధికారులకు కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారకలి లిశ్రీనివాసులు గారు పరిశీలించిరు. ఈనెల 30.04.2023 నుండి 10.05.2023 వరకు శ్రీదేవి భూదేవి సమేతలి చెన్నకేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వయంగా గ్రామానికి వెళ్లి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లులి పనులను పరిశీలించి దేవస్థాన అధికారులకు సూచనలు జారీ చేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలి లిధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రేపటి నుంచి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము అనుబంధ దేవాలయమైన ఊరుందూరులి లిగ్రామంలో వెలిసి శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా రేపు అంకురార్పణ జరుగుతుంది పది రోజులు జరిగేలి లిబ్రహ్మోత్సవాలును అత్యంత వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము ఆధ్వర్యంలో జరుగుతున్నాయి మా దేవస్థానం అధికారులు బ్రహ్మోత్సవాలు పనులు పూర్తి చేశారని తెలియజేశారు. అదేవిధంగా శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి విగ్రహాలు చాలా అద్భుతంగా ఉందనిలి లితెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు మరియు ఊరుందూరు గ్రామ ప్రజలు తప్పకుండా హాజరయ్యి బ్రహ్మోత్సవాల్ని విజయవంతంలి లిచేయవలసింది కోరుతున్నానులి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఏఈఓ లోకేష్ రెడ్డి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ వేణుగోపాల్ రెడ్డి, పవన్ కుమార్, సబ్ టెంపుల్ ఇన్చార్జ్ లక్ష్మయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, దేవాలయం అర్చకులు, మరియు గ్రామ పెద్దలు నీలకంఠ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి,చంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము విజయరాజు చిత్రపటానికి ఘన నివాళులు పంతగాని రమేష్,గోగులమూడి రాజు



పెనమలూరు ప్రజాపాలన ప్రతినిధి : ఉయ్యూరు మండలం ఆకునూరు గ్రామానికి చెందిన, అంబేద్కర్ వాది దమ్ము మురళి తండ్రి స్వర్గీయ దమ్ము విజయరాజు ఇటీవల మరణించగా శనివారం వారి జ్ఞాపకార్థ కూడికలో పాల్గొని వారి చిత్రపటం దగ్గర ఘన నివాళిలు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎ బి ఎస్ పార్టీ వ్యవస్థాపకులు పంతగాని రమేష్, పివి రావు మాల మహానాడు ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు గోగులమూడి రాజు, మరియు మాల మహానాడు నాయకులు బళ్ళారి మురళి, గుడపాటి చింతయ్య, దమ్ము సాల్మన్ రాజు తదితరులు నివాళులర్పించారు.

## నెమలిపురిలో కొనసాగుతున్న గడప గడపకు కార్యక్రమం



రాజుపాలెం: ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని నెమలిపురి గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు అందించి, ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. ప్రభుత్వ సేవలపై ఆరాతీస్తున్నారు. అమ్మా.పెన్షన్ అందిందా.., సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి, వాలంటీర్ల పనితీరు ఎలా ఉంది... అంటూ వారిని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గృహాలలో ఉన్న వృద్ధులను వికలాంగులను పరామర్శించి వారికి అండగా ఉంటామని పేర్కొంటున్నారు. పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వ సంస్కరణలతో కూడిన పాలన ప్రజలు గుర్తుంచుకొని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని గమనించాలని మంత్రి కోరుతున్నారు. మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు సంయుక్తంగా గ్రామాలలో సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామానికి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో మంజూరు చేసే రూ 20 లక్షలతో శాశ్వత వనరుల సమకల్పన, సమస్యల పరిష్కారం అభివృద్ధి పనులకు వినియోగిస్తామని ఆయన వివరించారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి , జడ్పిటిసి సభ్యులు దొంతి రెడ్డి సునీత రెడ్డి ,మండల నాయకులు బాసులింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి మండల ఇన్చార్జి పులిబండ్ల అశోక్ , పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ అచ్యుత శివప్రసాద్, నెమలిపురి సర్పంచ్ కొర్రకూటి వెంకాయమ్మ, కందులూరి నాగేశ్వరరావు, మస్తాన్ , నల్లగొర్ల సీతారామయ్య, బంక పాపారావు, తాటికొండ అంకమ్మరాజు, వేదాద్రి, కొర్రకూటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, గుత్త జిన్నియ్య ,ఎంపీడీవో తలుపుల శ్రీనివాసరావు, తహసిల్దార్ నళిని, పలు శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులున్నారు.

## సత్తెనపల్లి నియోజకవర్గం వావిలాల గోపాలకృష్ణయ్య 20వ వర్ధంతి





రాజుపాలెం, ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెంమండలంలోస్వాతంత్ర్య సమరయోధుడు పద్మభూషణ్ శ్రీ స్వర్గీయులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య గారి 20వ వర్ధంతి సందర్భంగా రాజుపాలెం మండల కార్యాలయం నందు గోపాలకృష్ణ గారికి మండల అధ్యక్షుడు తోట నరసయ్య ఆధ్వర్యంలో సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు గారు ఘన నివాళులర్పించడం జరిగినది అనంతరం మండల కేంద్రంలో డొక్కా సీతమ్మగారిలిఉచిత మంచినీటి చలివేంద్రమండల అధ్యక్షుడు తోట నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లిశ్రీ బొర్రా వెంకటఅప్పారావు చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా బొర్రా వెంకటఅప్పారావు మాట్లాడుతూ మిగతా పార్టీల్లోలిఅందరి నాయకుల్లారా తమ సొంత పేరుతో ఇలాంటి సేవాలికార్యక్రమాలు చేస్తూ ఉంటారు కానీ జనసేన పార్టీలో మా నాయకుడు పవన్ కళ్యాణ్ ఎందరో మహానుభావుల స్ఫూర్తితో ఆ మహనీయుల పేర్లు ఇలాంటి కార్యక్రమాలు పెట్టడం భావితరాలకు ఆదర్శంగా వారి యొక్క స్ఫూర్తిని తెలియజేసే విధంగాఇలాంటి మహానుభావుల పేర్లు మీద ఈలాంటి కార్యక్రమాలు చేయడం ఒకజనసేన పార్టీకే ఈ గొప్పతనం దక్కుతుందనిఅలాగే మరెన్నో సేవాకార్యక్రమాలుకూడా చేయాలని జనసైనికులుపిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజుపాలెంమండల అధ్యక్షుడు తోట నరసయ్యగారు సదాశివుడు కేదారిరమేష్ తోటలక్ష్మీనారాయణ మండలంలోని మండల కమిటీసభ్యులు గ్రామకమిటీసభ్యులు గ్రామ అధ్యక్షులు జనసైనికులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .

## పొన్నూరులో మరోసారి వైసీపీ జెండా ఎగరవేస్తాం: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు ఏప్రిల్ 29(ప్రజా పలానా ప్రతినిధి) :పొన్నూరు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ కంచుకోట అని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య అన్నారు. శనివారం గుంటూరు వైఎస్ఆర్సిపి ప్రాంతీయ కార్యాలయంలో పొన్నూరు నియోజకవర్గం మండల కన్వీనర్లు, గృహసారథులు, తో సమావేశం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నియోజకవర్గంలో 90 శాతం నిర్వహించామన్నారు .అలానే వైసీపీ సెంట్రల్ ఆఫీస్ కి 70 శాతం మిస్సేడ్ కాల్స్ వెళ్లడం జరిగిందని తెలిపారు. మరోసారి పొన్నూరు నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ జండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్థూల జాతీయ వృద్ధి రేటు 16.25 శాతం తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామి

### "దేశ ప్రగతి లోఆంధ్ర ప్రదేశ్ పాత్ర సర్వే నివేదిక విడుదల"



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్రంలో జరుగుతూన్న అభివృద్ధి కళ్ళకు కనపడకుండా అడ్డుపడే దురదృష్ట ప్రయత్నాలను సమర్ధవంతంగా తిప్పి కొట్టాలని ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు పిలుపు నిచ్చారు. జర్నలిస్టు ఆంగ్ల మాస పత్రిక సంపాదకులు వి.వి.ఆర్ కృష్ణం రాజు రూపొందించిన "దేశ ప్రగతి లో ఆంధ్ర ప్రదేశ్ పాత్ర సర్వే నివేదిక విడుదల" సందర్భంగా స్థానిక సి.ఆర్. మీడియా అకాడెమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సు కు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని రాజకీయ పక్షాలు, పత్రికలు తమ రాజకీయ, పత్రికా ప్రాయప్రయోజనాలను మాత్రమే దృష్టిలో ఉంచుకుని ప్రజల కళ్ళకు గంతలు కట్టే ప్రయత్నం చేస్తూన్నారని ఆయన అన్నారు. అయితే, ప్రజల మనోభావాలతో పాటు రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటుందన్న సంగతిని ఈ వర్గాలు పూర్తిగా పక్కన పెట్టేయడం విచారించదగ్గ అంశమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సందర్భాల్లో వెలువరించిన అధికారిక సమాచారం సేకరించి, దాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచి ఆంధ్ర ప్రదేశ్ వృద్ధి రేటును కళ్లముందుంచే ప్రయంత్నం చేసిన వి.వి.ఆర్ కృష్ణం రాజు అభినందనీయులని ఆయన అన్నారు. జర్నలిస్టు ఆంగ్ల మాస పత్రిక సంపాదకులు వి.వి.ఆర్ కృష్ణం రాజు మాట్లాడుతూ తాము సమీకరించిన గణాంకాలన్నీ నీతిఆయోగ్, భారతీయ రిజర్వు బ్యాంక్, వివిధ రాష్ట్రాలు విడుదలచేసిన సామాజిక ఆర్ధిక సర్వేల నుంచి సేకరించినవే అన్నారు. మీడియా అకాడెమీ సెక్రెటరీ శ్రీ ఎం. బాలగంగాధర తిలక్ మాట్లాడుతూ విద్యారంగం లో నాడు-నేడు కార్యక్రమం గొప్ప విప్లవాత్మక మార్పులు తెస్తోందన్నారు. విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వాలు పెట్టె పెట్టుబడులు సమాజాన్ని ముందుకు నడిపిస్తాయని అన్నారు. అధ్యాపక విభాగం, రాష్ట్ర అధ్యక్షులు మాది రెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో వున్నా అసత్యాలు ప్రజలు తిరస్కరిస్తున్నారన్నారు. సీనియర్ జర్నలిస్టు చందన మధు మాట్లాడుతూ కొన్ని పత్రికలు చెప్పేవన్నీ వాస్తవాలు కాదన్నారు. రాజకీయ, కుల, మత ప్రాంతీయ భేదాలకతీతంగా పత్రికలూ పనిచేయాలని ఆయన అన్నారు.జర్నలిస్టు ఆంగ్ల మాస పత్రిక సంపాదకులు వి.వి.ఆర్ కృష్ణం రాజు ను ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు సన్మానించారు.

## వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతాం..: ఏఐటీయూసీ ఎల్.నాగసుబ్బారెడ్డి,ఉద్దె.మద్దిలేటి



కడప, ప్రజా పాలన ప్రతినిధి : కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో కడప నగరంలోని కలెక్టర్ ఆఫీస్ దగ్గర శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనకు ఏఐటీయూసీ జిల్లా సమితి పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి. ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత, కాంట్రాక్టర్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చాలా దారుణం అన్నారు.కాంట్రాక్టు ఉద్యోగులను మాట ఇచ్చిన ప్రకారం వెంటనే రెగ్యులర్ చేయాలి , అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు పెంచాలి.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మనెంట్ చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలపై పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మద్దతుగా ఉద్యమాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాల్సిందని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ జెఏసి అమరావతి కడప జిల్లా నాయకులు మరియు కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుపరిపాలనకు కేరాఫ్ సీఎం జగన్ ప్రభుత్వం..

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, సామాన్యుడికి కూడా పరిపాలనను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. శనివారం 59 వ డివిజన్ 253 వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానా, అధికారులతో కలిసి అజిత్ సింగ్ నగర్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. 293 గడపలను సందర్శించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారి నుండి సలహాలు, అర్జీలు స్వీకరించారు. కొత్తగా వచ్చిన వారికి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని వాలంటీర్లకు సూచించారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు వచ్చిన సమస్యలపై శనివారానికి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ను అందజేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా పరిష్కారం కానీ ఇండివిడ్యువల్ గ్రీవెన్సెస్ కోసం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని మే 9 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. స్పందనకు ఇది మరింత మెరుగైన రూపమని.. ఈ కార్యక్రమం కోసం 1902 హెల్ప్ లైన్ నంబర్ కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సీఎంఓహెచ్ రత్నావళి, డీఈ(ఇంజనీరింగ్) గురునాథం, డీఈ(వాటర్ సప్లై %డ% యూజిడి) రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సీడీఓ జగదీశ్వరి, నాయకులు నందెపు సురేష్, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, కంభగళ్ల రాజు, వేణు, కృష్ణ, అఫ్రోజ్, భోగాది మురళి, నేరెళ్ల శివ, అమిత్, రాజు, నాయక్, ఉమా రమేష్, ప్రకాష్, సాంబశివరావు, నాగుల్ మీరా, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అధికారి కే రక్షణ కరువా?



మచిలీపట్నం టౌన్ ఏప్రిల్ 29 ప్రజాపాలన: జిల్లా స్థాయిలో పోలీస్ ఉన్నతాధికారి కి చేదు అనుభవం ఎదురైంది. జిల్లా ఇంచార్జ్ మంత్రి రోజా పర్యటనలో బందరు డి.ఎస్.పి. మాసూమ్ బాషా ని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఏయ్ ,పక్కకు పో అంటూ దూషించడం గమనార్హం. శుక్రవారం జిల్లా ఇంఛార్జి మంత్రి ఆర్.కే.రోజా ను కలుసుకునే క్రమంలో కృష్ణా జిల్లా ఎస్.పి. పి. జాషువా ప్రోటోకాల్ విషయంలో డి.ఎస్.పి. మాసూమ్ బాషా తన డ్యూటీ లో బాగంగా అనుకోకుండా జోగి రమేష్ ని, వెనక నుండి చూసుకోకుండా కొద్దిగా డి.ఎస్.పి.చెయ్యి తగలడంతో , కోపోద్రిక్తుడైన రమేష్ , ఏయ్, ముందు నువ్వు పక్కకు పో అంటూ దూషించడం జరిగింది. ఇది చూసిన అక్కడకు విచ్చేసిన ప్రముఖులు సైతం విస్తు పోవడం జరిగింది..

## అంబటి ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు జన్మదిన వేడుకలు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి: యువకుడు, విద్యావంతుడు, నిరాడంబరుడు, నిందా రహితుడు,బ్నిధుల సమీకరణలో కృష్ణచాతుర్యం కలవాడు, పల్నాడు జిల్లా అభివృద్ధికి కంకణబద్ధుడు అయిన నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు సత్తెనపల్లి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో రాష్ట్ర జల వనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆయనతో పాటు మాజీ మంత్రివర్యులు, గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, పల్నాడు జిల్లా వైకాపా వైద్య విభాగం కన్వీనర్ గజ్జల నాగభూషణ్ రెడ్డిలు కేక్ కట్ చేసి ఎంపీ లావుకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు , రాష్ట్రరైతు సలహా కమిటీ సభ్యులు, కళ్యం విజయభాస్కర్ రెడ్డి, పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి వైద్యుల విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, జొన్నలగడ్డ ఆనంద్, కోడి రెక్క దేవదాసు, యునస్, రమణయ్య తదితరులు ఉన్నారు.

## చదువుతో పాటు సంస్కారం అలవర్చుకోవాలి



పాలకొల్లు, ఏప్రిల్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :విద్యార్థులు చిన్ననాటి నుండి చదువుతో పాటు సంస్కారాన్ని, సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం సాయంత్రం పాలకొల్లు లయన్స్ క్లబ్ హాలులో జరిగిన దీప్తి స్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో డాక్టర్ రాజ్యలక్ష్మి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు, మెరిట్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి తెలియచేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన దీప్తి స్కూల్ యాజమాన్యాన్ని డాక్టర్ రాజ్యలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో దీప్తి స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావూరి అప్పారావు, ప్రిన్సిపాల్ లలిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ప్రతి గడపలో ఘన విజయం సాధించిన "జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగనన్న" కార్యక్రమం



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి: "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమం ముగింపు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ సర్కిల్ నుండి టౌన్ నాలుగు మాడవీధుల మీదుగా పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు. అనంతరం ఎమ్మెల్యే గారి కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ అంజురు తారక శ్రీనివాసులు, బోర్డు మెంబర్లు పసల సుమతి, మున్నా,జయశ్యామ్, చింతామణి పాండు,నాని, వెంకీ,రేణిగుంట సర్పంచ్ నగేష్, కందాటి ఈశ్వర్ రెడ్డి,ప్రభాకర్,గోరా,ఫజల్,సాగర్ బి, సునీత సింగ్, షర్మిల ఠాగూర్,ఇందిరా, కొల్లూరు హరినాయుడు,కొన్నలి రమేష్, గోపి గౌడ్,మధు రెడ్డి,దాము,ఖాదర్ బాషా, శంకర్, అంకయ్య, మురళి యాదవ్, యుగంధర్, సుబ్బరాయుడు, జగదీశ్వరయ్య, షబ్బీర్,అబ్బు, సుధాకర్,పసలు కృష్ణయ్య,గాడిపాకుల కిరణ్, బాల,భవాజి, అట్లా రమేష్, పోలి గుణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఫెయిల్ అయినంత మాత్రాన ఎవరో చనిపోవాల్సిన అవసరం లేదు: బహుజన విద్యార్థి విభాగం

నందిగామ ఏప్రిల్ 29 ప్రజాపాలన ప్రతినిధిఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఫెయిల్ అ య్యామనే బాధలో రాష్ట్రంలో కొందరు విద్యార్థినీ , వి ద్యార్థులు ఆత్మహత్య చేసుకొని, చనిపోవడం జరిగిం దిఅలా చనిపోయిన వారికి బహుజనవిద్యార్థిసంఘం (బి. ఎస్. యు )తరపున బహుజన విద్యార్థి సంఘ నందిగామ అధ్యక్షులు మార్కపూడి రాహుల్ సంతా పం తెలిపారు.అలాగే, వారి కుటుంబ సభ్యులకు ప్ర ఘాడ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకళాశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల సున్నితంగా వ్యవహా రించాలని, విద్యార్థులు ఫెయిల్ అయ్యామనే బాధలో తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని విద్యార్థినీ, విద్యార్థులను కోరారు.



## ఇంట్రెస్టింగ్ అండ్ గ్రాండ్ గా "బిచ్చగాడు 2" ట్రైలర్.!




గత కొన్నాళ్ల కితం తమిళ్ సహా తెలుగు సినిమా బాక్సాఫీస్ దగ్గర కూడా పెద్ద హిట్ అయ్యినటువంటి చిత్రం ''బిచ్చగాడు''. మల్టీ టాలెంటెడ్ విజయ్ ఆంటోని హీరోగా నటించిన ఈ చిత్రం భారీ వసూళ్లు కొల్లగొట్టి అప్పట్లో అదరగొట్టింది. మరి ఇంత పెద్ద హిట్ సినిమాకి సీక్వెల్ ని కూడా తర్వాత అనౌన్స్ చేయడం మంచి ఆసక్తిగా మారింది. అక్కడ నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ తో వస్తున్న విజయ్ ఆంటోనీ అండ్ టీం ఈసారి ఎట్టకేలకు ట్రైలర్ ని రిలీజ్ చేసి సినిమాపై మరింత క్లారిటీ ఇచ్చారు.అయితే ఈ ట్రైలర్ మాత్రం మంచి ఆసక్తిగా అదే సమయంలో గ్రాండ్ విజువల్స్ తో కనిపించడం విశేషం. ఇంకా ఇంట్రెస్టింగ్ పాయింట్ ఏమిటంటే ఈ చిత్రంలో కూడా గత సినిమాలో చూపించిన విధంగా ఎమోషనల్ సీన్స్ కాస్త సహజత్వానికి దగ్గరగా కూడా చూపించడం విశేషం. ఓ పక్క పెద్ద బిజినెస్ మెన్ గా విజయ్ ఆంటోనీ కనిపిస్తూ ఉండగా ఆ సమయంలో గ్రాండ్ విజువల్స్ తర్వాత నాచురాలిటీకి తగ్గ విజువల్స్ తో ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గానే ఉంది.అలాగే 'బిచ్చగాడు' అనే ట్రాక్ కూడా బ్యాక్గ్రౌండ్ స్కోర్ లో అప్పటి సినిమా ట్రీట్ ని గుర్తు చేస్తుంది. అలాగే ఏఈ సినిమాపై హైప్ పెంచిన బ్రెయిన్ ట్రాన్స్ ప్లాంటేషన్ పై సీన్స్ కూడా చూపించారు. అయితే ఇందులో మేజర్ డిజప్పాయింటింగ్ అంశం ఏదన్నా ఉంది అంటే గత సినిమాలో కనిపించిన అమ్మ సెంటిమెంట్ ఈ చిత్రంలో లేనట్టే అనిపిస్తుంది. అయితే ఆ ఎలిమెంట్ కోసం కూడా ఎదురు చూస్తున్న వారు కాస్త నిరాశ చెందవచ్చు. కానీ ట్రైలర్ మాత్రం ప్రామిసింగ్ గా ఉందని చెప్పొచ్చు.

## తన లైనప్ పై క్రేజీ అప్డేట్స్ ఇచ్చిన కిచ్చా.!



మన సౌత్ ఇండియా సినిమా దగ్గర మంచి క్రేజ్ ఉన్నటువంటి స్టార్ హీరోస్ లో కన్నడ ఇండస్ట్రీ బాద్షా కిచ్చా సుదీప్ కూడా ఒకరు. మరి రీసెంట్ గా భారీ పాన్ ఇండియా సినిమా "ఖబ్జ" లో కనిపించిన తాను అంతకుముందు "విక్రాంత్ రోణా" తో మంచి బాక్సాఫీస్ హిట్ కూడా అందుకున్నారు. ఇక తన నెక్స్ట్ ప్రాజెక్ట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా తానే తన లైనప్ పై సాలిడ్ అప్డేట్స్ అందించారు.తన లేటెస్ట్ పోస్ట్ లో అయితే తాను ప్రస్తుతం ఒకే చేసిన మూడు చిత్రాల్లో ఒక సినిమా తాలూకా ప్రోమో షూట్ చేశామని అలాగే మే 22 నుంచి అయితే షూటింగ్ స్టార్ట్ చేయనుండగా జూన్ 1న అయితే లాంచ్ చేస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా ఈ చిత్రం స్క్రిప్ట్ ఆ జానర్ నన్ను బాగా ఎగ్జైట్ చేశాయని అయితే కిచ్చా తెలిపారు. దీనితో ఆ సినిమా ఏంటో ఎలా ఉంటుందో అనేది తెలియాలి అంటే ఈ జూన్ వరకు ఆగాల్సిందే మరి.

# సమంత యాక్షన్ స్టంట్స్ అదుర్స్..

స్టార్ హీరోయిన్ సమంత తన యాక్షన్ తో అలరించింది. తన బర్త్ డే సందర్భంగా తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ లో పెప్సీ యాడ్ పోస్టు చేసిన విషయం తెలిసిందే. ఇందులో చబ్బీ గర్ల్ గా కనిపించడంతో పాటు సూపర్ విమెన్ లా కనిపించి కవ్వించింది. ఈ యాడ్ లో తన యాక్షన్ తో ఆకట్టుకుంది. పెప్సీ కి చెందిన ఈ యాడ్ లో సామ్ మునుపటి సమంతలా ఎనర్జెటిక్ గా క్యూట్ గా సెక్సీగా కనిపించింది. తాజాగా ఆ యాడ్ కోసం చేసిన స్టంట్స్ కు సంబంధించిన పిక్స్ ను ఇన్ స్టా ద్వారా పంచుకుంది. ఈ పిక్స్ ప్రస్తుతం వైరల్ గా మారాయి. సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీల్లో సమంతకు ఉన్న క్రేజీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తన టాలెంట్ తో



టాప్ హీరోయిన్ గా మారింది సామ్. ఫ్యామిలీ మ్యాన్ లాంటి వెబ్ సిరీసులతో బాలీవుడ్ ప్రేక్షకులను కూడా అలరించింది. తన గ్లామర్ తోనే కాకుండా ఫిట్నెస్ తో ఎంతో గుర్తింపు తెచ్చుకుంది సామ్. ఇప్పుడు యాక్షన్ సీక్వెన్స్ కూడా చేస్తూ ఆకట్టుకుంటోంది. తాజాగా స్టార్ హీరోల తరహాలో స్టంట్స్ చేస్తూ ఆశ్చర్యపరిచింది సమంత. ఫ్యామిలీ మ్యాన్ 2 లో కూడా సామ్ యాక్షన్ సీక్వెన్స్ లో నటించింది. డీగ్లామర్ రోల్ లోనూ బాగా ఆకట్టుకుంది ఈ బ్యూటీ. సమంత ఫిట్నెస్కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్న విషయం తెలిసిందే. డైలీ వర్కవుట్స్ చేస్తూ చాలా ఫిట్ గా ఉంటుంది. కొంతకాలంగా తాను అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నా తను చేసే ఫిట్ నెస్ వర్కవుట్స్ వల్లే చాలా త్వరగా ఆ సమస్యల నుండి బయటపడింది. క్రమం తప్పకుండా చేసే వ్యాయామాల వల్ల తనను తాను చక్కగా తీర్చిదిద్దుకుంది. అలా శారీరక మానసిక సమస్యలు ఎదురైనా వాటితో పోరాడింది. ఈ మధ్యే వచ్చిన యశోధ చిత్రంలో సమంత యాక్షన్ చేసింది. ప్రస్తుతం సమంత అమెరికన్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ సిటాడెల్ ఇండియన్ వర్షన్ టీవీ సిరీస్ లో నటిస్తోంది.

# సమ్మర్ హీట్ తట్టుకోలేక టాలీవుడ్ హీరోలు...!


టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఎక్కువ శాతం మంది సమ్మర్ హాలీడేస్ ను ఎంజాయ్ చేస్తున్నారు. కొందరు విదేశాలకు ఫ్యామిలీతో పాటు వెళ్తే.. మరి కొందరు హైదరాబాద్ లేదా ఇండియాలోనే మరేదైనా హాలీడే స్పాట్ ని చూసుకుని సమ్మర్ హాలీడేస్ ను ఎంజాయ్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవలే మహేష్ బాబు మొత్తం కుటుంబ సభ్యులతో విదేశాలకు వెళ్లిన విషయం తెల్సిందే. ఆయన ముందుగా ప్లాన్ చేసుకున్న దాని ప్రకారం త్రివిక్రమ్ సినిమా యొక్క తాజా షెడ్యూల్ ను నిర్వహించాల్సి ఉంది. మే నెలలో 15 నుంచి 20 రోజుల పాటు చిత్రీకరణ లో మహేష్ బాబు పాల్గొనాల్సి ఉన్నా కూడా సమ్మర్ హీట్ కారణంగా షూటింగ్ కు బ్రేక్ ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. అసలు విషయం ఏంటి అనేది తెలియాల్సి ఉంది. ఇక అల్లు అర్జున్ కూడా పుష్ప 2 సినిమా షూటింగ్ కి చిన్న బ్రేక్ తీసుకున్నాడు. మే నెల రెండవ లేదా మూడో వారం వరకు సినిమా షూటింగ్ మళ్లీ మొదలు పెట్టేందుకు



సుకుమార్ ఆసక్తిగా లేదు అంటూ వార్తలు వస్తున్నాయి. దాంతో అల్లు అర్జున్ ఫ్యామిలీ తో అతి త్వరలోనే హాలీడేకి విదేశాలకు ఎగిరే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్ లో ఎండలు గతంతో పోల్చితే మరింత ఎక్కువగా ఉన్నాయి. దాంతో ఔట్ డోర్ షూటింగ్స్ అంటే హీరోలు భయపడుతున్నారు. హీరోలు మాత్రమే కాకుండా ఇతర యూనిట్ సభ్యులు మరియు నిర్మాతలు కూడా ఇంత వేడికి షూటింగ్ అవసరం లేదు అన్నట్లుగా భావిస్తున్నారు. జూన్ నెలలో ఎండలు తగ్గిన తర్వాత మళ్లీ టాలీవుడ్ లో షూటింగ్స్ సందడి మొదలు అయ్యే అవకాశాలు ఉన్నాయి. మొత్తం షూటింగ్స్ ఆగిపోయాయా అంటే అదేం లేదు.. ప్రస్తుతానికి కొన్ని షూటింగ్ జరుగుతున్నాయి. త్వరలోనే వాటిల్లో కొన్ని సినిమాల షూటింగ్స్ కు బ్రేక్ పడే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు.

# విరూపాక్ష.. బాక్సాఫీస్ భయమేళ!

సాయి ధరమ్ తేజ్ హీరోగా కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి వచ్చిన చిత్రం విరూపాక్ష. ఈ మూవీథియేటర్స్ లో సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకొని డీసెంట్ కలెక్షన్స్ తో దూసుకుపోతోంది. తేజ్ కెరియర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ దిశగా ఈ మూవీ కొనసాగుతోంది. కంప్లీట్ హర్రర్ థ్రిల్లర్ జోనర్ లోనే ఈ సినిమాని దర్శకుడు కార్తీక్ దండు ఆవిష్కరించారు. ఇక ఈ మూవీకి తేజ్ కూడా ప్రాణం పెట్టి పనిచేశారు. అదిరిపోయే ట్విస్ట్ లు సీట్ ఎడ్జ్ కూర్చోబెట్టే సీక్వెన్స్ లతో దర్శకుడు అద్భుతంగా కథని నడిపించారు. ఇక ఈ మూవీకి స్క్రీన్ ప్లే డైలాగ్స్ సుకుమార్ అందించారు. తేజ్ కెరియర్ లో



మొట్టమొదటి 50 కోట్ల మూవీ ఇదే కావడం విశేషం. మొదటి మూడు రోజుల్లోనే ఈ సినిమా 22 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్ ని రీచ్ అయ్యింది. మొదటి వారంలోనే ఏకంగా 50 కోట్ల గ్రాస్ క్లబ్ లో చేరిపోయింది. అయితే విరూపాక్ష సినిమాకి ఏప్రిల్ 21న రిలీజ్ అయినా శాకుంతలం సినిమా అడ్డు పడుతుందని భావించారు. అయితే ఆ మూవీ డిజాస్టర్ అయ్యింది. దీంతో తేజ్ స్పీడ్ కొనసాగుతూ వస్తోంది. ఇక ఏప్రిల్ 28న రిలీజ్ అయిన అఖిల్ ఏజెంట్ మూవీ విరూపాక్ష కలెక్షన్స్ కి బ్రేక్స్ వేస్తుందని అంచనా వేశారు. అయితే ఏజెంట్ తో పాటు పొన్నియన్ సెల్వన్ 2 రిలీజ్ అయిన కూడా విరూపాక్ష ఏకంగా 1.50 కోట్ల షేర్ వచ్చింది. రెండు వారల తర్వాత ఈ స్థాయిలో షేర్ అంటే మంచి కలెక్షన్స్ అని చెప్పాలి. ఇక ఏజెంట్ మూవీకి కూడా నెగిటివ్ టాక్ రావడంతో మరల వీకెండ్ రెండు రోజులు కలెక్షన్స్ కొంత వరకు పెరిగే అవకాశం ఆడొచ్చు అని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా మూడు పాన్ ఇండియా సినిమాలు వచ్చిన కూడా విరూపాక్ష కలెక్షన్స్ పై ప్రభావం చూపించలేక పోయాయి అంటే ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో అర్థం చేసుకోవచ్చు. మరి లాంగ్ రన్ లో ఏమైనా వంద కోట్ల క్లబ్ లో విరూపాక్ష చేరే అవకాశం ఉంటుందా అనేది వేచి చూడాలి.

## రామబాణం' ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్, వెన్యూ ఫిక్స్




గోపీచంద్ హీరోగా శ్రీవాస్ దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ ఫ్యామిలీ యాక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్ మూవీ రామబాణం. డింపుల్ హయతి హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో విలక్షణ నటుడు జగపతిబాబు, కుష్బూ కీలక పాత్రలు చేసారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ పై భారీ స్థాయిలో నిర్మితం అయిన రామబాణం మూవీ మే 5న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. మరోవైపు ఇటీవల రిలీజ్ అయిన ఈ మూవీ టీజర్, సాంగ్స్, ట్రైలర్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై మంచి హైప్ ఏర్పరిచాయి. కాగా ఈ రామబాణం ప్రీ రిలీజ్ ఈవెంట్ ని ఏప్రిల్ 30న హైదరాబాద్ ఫిలిం నగర్ లోని జెఆర్సీ కన్వెన్షన్ సెంటర్, హాల్ 2లో సాయంత్రం 6 గం. ల నుండి గ్రాండ్ గా నిర్వహించనున్నట్లు మేకర్స్ కొద్దిసేపటి క్రితం అఫీషియల్ గా ప్రకటించారు. ఆకట్టుకునే కథ, కథనాలతో తెరకెక్కిన రామబాణం మూవీ తప్పకుండా ఆడియన్స్ ని ఆకట్టుకుంటుందని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com